VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

నంపుటి 18 నంచిక 309] విజయవాడ 14—2—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" సర్క్యులేషన్ పెంపుదల
ఉద్యమం నందర్భంగా ఫిబ్రవరి 15 నుండి మార్చి 15 వరకు
"విశాలాంధ్ర" చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40—00	....	రు. 55—00
6 నెలలకు	20—00	....	28—00
3 నెలలకు	11—00	....	14—00
నెలకు	3—75	....	5—00

కంబిధర్మవరం, కోర్టర్ బెంగుళూర్, బెనారస్ పట్టుచీరలకు పేరు పొందిన మెహర్ సిల్క్ హౌస్ — బొ. మాజేటి రామమోహనరావు & కం.
ఫోన్ నెం. 4134 & 5948

కాంగ్రెస్‌లో అన్ని అధికారపదవులకు అతుల్య ఘోష్ రాజీనామా

బెంగాల్ ఎన్నికల్లో పరాజయ ఫలితం

కలకత్తా, ఫిబ్రవరి 13

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్య ఘోష్ కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గ సభ్యత్వానికి, కేంద్ర ఎన్నికల కమిటీకి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల కమిటీకి రాజీనామా యిచ్చినట్లు నే డిక్కడ తెలియ వచ్చింది.

రాజీనామా లేఖను శ్రీ అతుల్యఘోష్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్పకు పంపినట్లు తెలుస్తోంది

మధ్యంతర ఎన్నికల్లో బెంగాల్ కాంగ్రెస్ ఘోర పరాజయంపాలు గావటమే అతుల్య ఘోష్ రాజీనామాకు కారణం అంటున్నారు.

"మీ రిచ్చిన పనిని నిర్వర్తించటానికి నేనెప్పుడూ సిద్ధంగానే వుంటాను" అని కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసిన లేఖలో శ్రీ ఘోష్ అన్నారు.

ఐక్యసంఘటన విజయోత్సవం

కలకత్తా, ఫిబ్రవరి 12

ఈ వారాంతంలో కలకత్తా బ్రిగేడ్ పెరేడ్ మైదాన్‌లో బెంగాల్ ఐక్యసంఘటన తన విజయోత్సవ సభ జరుపుతుం.

ఈ విషయాన్ని ఐక్య సంఘటన కన్వీనర్ శ్రీ సుధీంద్రకుమార్ ప్రకటించారు.

ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని గవర్నర్ బర్తరఫ్ చేసిన తర్వాత నవంబరు 22వ తేదీన ఇదే మైదాన్‌లో సభ జరపటానికి ఐక్య సంఘటన ప్రయత్నించగా పోలీసులు అటకాయించారు. అనేకమంది నాయకుల్ని పోలీసులు నిర్బంధంగా కొట్టారు.

అదే మైదానం నుంచి ఐక్య సంఘటన జరుపుతూ మరొక పక్షంవారి కిందకు లాగబోగా ఆ పక్షంవారు దీంబటంతో ఘర్షణ జరిగిందని తెలుస్తున్నారు.

... ఇటుకలు ఇరువర్గాలు విసురుకున్నారనీ, అయితే ఎవరూ అరెస్టు కాలేదనీ అంటున్నారు.

ఉత్తర కలకత్తాలో నిమ్నతలాప్రాంతంలో జరిగిన చేతిదాంబుల దాడిలో ఒకవ్యక్తి మరణించాడు.

కలకత్తాలో ఘర్షణలు: ఇరువురి మృతి

నలుగురి అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 12

తూర్పు కలకత్తాలో మనిక్తలా ప్రాంతములో నిన్న రాత్రి ఒక గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడు. మరొకరు గాయపడ్డాడు.

వెయ్యిమందిదున్న జనంగుంపు ఆ ప్రాంతంలోని పోలీసు స్థావరంపై ఇటికలు, సోడాబుడ్లు, ఏసిడ్ బల్బులతో దాడి చేశారని పోలీసులు అన్నారు. నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఇతర వివరాలు తెలియలేదు.

రెండు వర్గాలమధ్య ఘర్షణ

రెండు రాజకీయ వర్గాలకు చెందినవారు పరస్పరం రాళ్లు విసురు కొనటంలో నాలుగు కార్లు దెబ్బతిన్నాయి. మరో రెండు కార్లు దగ్ధమయ్యాయి.

ఎన్నికలలో గెలిచిన ఒక పక్షంవారు

అతుల్యఘోష్ మూడు చోట్ల పరాజయం ప్రాప్తి

కలకత్తా, ఫిబ్రవరి 12

బెంగాల్ రాష్ట్ర శాసనసభకు ఏరోజు విధంగా ఎన్నిక కావాలని, ఒకటికి బదులు మూడు నియోజక వర్గాలనుంచి పోటీచేసిన ఇండియన్ నేషనల్ డెమ్రాటిక్ ఫ్రంటు నాయకుడు శ్రీ అతుల్యోష్ ఘోష్‌కు పరాజయమే ప్రాప్తించింది.

మాజీమంత్రి అయిన శ్రీ ఘోష్ ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని కూల్చిదోయడానికి నానా అవస్థలు పడ్డ ముఖ్యుల్లో ఒకరు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నారని ఈయనను అతుల్య ఘోష్ కాంగ్రెసు నుంచి వెళ్ళగొట్టారు.

తర్వాత పేరేవార్టీ పెట్టి మధ్యంతర ఎన్నికల్లో 97 స్థానాలకు తన అభ్యర్థుల్ని పోటీ పెట్టారు. అయితే ఇంతవరకు ఒకే ఒక అభ్యర్థి గెలుపొందారు.

అతుల్యోష్‌ఘోష్ మాత్రం యెంటల్లీ (కలకత్తా) చాంతా (బంకూరా) దంగనంగా (24 పరగణాలు) అనే మూడు నియోజక వర్గాల్లో పోటీచేసి మూడుచోట్ల బిడిపోయారు. ఒకచోట డిపాజిట్ కూడా పోయింది.

కాంగ్రెసుకు ఒక్క సీటు కూడా రాని స్థితి

కలకత్తా నగరంలో

కలకత్తా, ఫిబ్రవరి 15

పశ్చిమ బెంగాల్‌లో యింతవరకు ప్రకటించిన ఫలితాలనుబట్టి కలకత్తా నగరంలోని పట్టణ ప్రాంతాలలో కాంగ్రెసు ఉత్తర హౌరానియోజకవర్గంలో మినహా మరే నియోజకవర్గంలోనూ గెలుపొందలేదు.

బర్దాన్ జిల్లా పారిశ్రామిక ప్రాంతంలో రెండు సీట్లకన్నా ఎక్కువ సీట్లు రాలేదు. ఈ పారిశ్రామిక ప్రాంతంలో దుర్గాపూరు, అసన్‌సోల్ కూడా ఉన్నాయి.

కాంగ్రెసు గ్రామీణ ప్రాంతాల నియోజకవర్గాలలో కొన్నింటిని సంపాదించుకున్నది. ఉత్తరబెంగాల్‌లో ఎక్కువ విజయాలు సంపాదించింది.

జ్యోతిబాసు విజయం

కలకత్తా, ఫిబ్రవరి 13

24 పరగణాల జిల్లాలోని బారానగర్ నియోజకవర్గంనుండి మార్క్సిస్టుపార్టీ నాయకులు, ఐక్యసంఘటన ప్రభుత్వంలో మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు 17.592 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

కాంగ్రెసు అభ్యర్థి అనురేంద్రనాథ భట్టాచార్యతోబాటు మరో అభ్యర్థికూడా యీ స్థానంలో పోటీచేశారు.

బారానగర్, తదితర నియోజకవర్గాల లెక్కింపు జరుగుతుండగా, బారక్‌పూర్ సబ్‌డివిజన్ కార్యాలయం ఎదుట సుమారు 50 వేలమంది ప్రజలు గుమిగూడారు.

జ్యోతిబాసు 17వేల వోట్ల మెజారిటీతో వున్నారని ప్రకటించగా, ప్రజలు ఉత్సాహం పట్టలేకపోయారు. నిశ్శబ్దంగా వుండవలసిందిగా జ్యోతిబాసు మైక్‌లో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జ్యోతిబాసు గెలిచినట్లు ప్రకటన చేయగానే, అక్కడి ప్రజలు టపాసులు పేల్చారు. వందలాదిమంది ఎర్రజెండాలు ఎగరవేశారు, "జ్యోతిబాసు జిందాబాద్" "ఐక్యసంఘటన జిందాబాద్" అనే నినాదాలు మార్మోగాయి.

సంయుక్త ప్రకటన

ఉస్మానియా, ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి ప్రతినిధులచే

హైదరాబాదు, ఫిబ్రవరి 13

నిన్న రాత్రి న్యూ ఎం. ఎల్. ఎ. క్వార్టర్సులో ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాల ప్రతినిధులు, ఆంధ్ర, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి ప్రతినిధుల సదస్సు సభ్యుల సమావేశానంతరం నేటి సాయంత్రం ఈ క్రింది సంయుక్త ప్రకటన జారీ చెయ్యబడింది.

రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడిన విచారకర పరిస్థితులకు ప్రభుత్వాన్ని బాధ్యులు చేశారు.

ప్రస్తుత పరిస్థితికి నిరుద్యోగమే ప్రధాన కారణమనీ, విద్యార్థులంతా ఐక్యంగావుండాలనీ, నిరుద్యోగానికి వ్యతిరేకంగా పోరాడాలనీ, జాతీయ సమగ్రతను కాపాడాలనీ విజ్ఞప్తి చేశారు.

పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల పూర్తి వివరాలు

మొత్తం స్థానాలు 280 ప్రకటించిన స్థానాలు 280

పార్టీలు	యివ్వడు గెలిచిన స్థానాలు	పోటీచేసిన స్థానాలు	1967 ఎన్నికల్లో గెలిచిన స్థానాలు
కాంగ్రెస్	55	280	127
ఐక్యసంఘటన	210	270	133
ఐక్యసంఘటనలోని పార్టీలు :			
మార్క్సిస్టుపార్టీ	80	97	43
కమ్యూనిస్టుపార్టీ	30	36	16
బంగ్లాకాంగ్రెస్	33	40	34
ఫార్వర్డ్బ్లాకు	21	28	13
ఫార్వర్డ్బ్లాకు (మార్క్సిస్టు)	1	2	—
ఎస్. ఎస్. పి	9	13	7
ఆర్. ఎస్. పి	12	17	—
వర్కర్స్‌పార్టీ	2	2	—
గోర్ఖాలీగ్	4	4	—
సోషలిస్టు యూనిటీసెంటర్	7	7	—
ఆర్. పి ఐ. బి	2	2	—
ఐక్యసంఘటన ఇండిపెండెంట్లు	9	13	—
యితర పార్టీలు :			
ఏ. ఎస్. పి.	5	24	7
బి. ఎన్. డి. ఎస్. (అతుల్యోష్)	1	195	—
ప్రోగ్రెసివ్ ముస్లింలీగ్	3	48	—
లోక్‌సేవక్ సంఘ్	4	6	—
ఇండిపెండెంట్లు	2	—	—
జనసంఘ్	—	50	1

ఐక్యసంఘటనకు అఖండ విజయం

ఫలితాలు ప్రకటించిన 280 స్థానాల్లో 210 ఐక్యసంఘటనకు లభ్యం

కలకత్తా, ఫిబ్రవరి 13

పశ్చిమ బెంగాల్ శాసన సభలోని 280 స్థానాల ఫలితాలు ప్రకటింపబడినవి. వాటిలో 210 ఐక్యసంఘటనకు, కాంగ్రెసుకు 55 స్థానాలు లభించాయి.

ఐక్యసంఘటన 270 స్థానాలకు పోటీ చేసింది. అవు స్థానాలను లోక్ సేవక్ సంఘం, ఏ. యస్. పి. అసమ్మతి వర్గానికి నాలుగు స్థానాలను వదలివేసింది.

మార్క్సిస్టుపార్టీ 97, బంగ్లాకాంగ్రెస్ 40, కమ్యూనిస్టు 36, ఫార్వర్డ్‌బ్లాక్ 28, ఆర్. యస్. పి. 17, యస్. యస్. పి 13, సోషలిస్టు యూనిట్ సెంటర్ 7, గూర్ఖాలీగ్ 4, వర్కర్స్ పార్టీ 2, ఆర్. సి. పి. ఐ 2, ఫార్వర్డ్‌బ్లాక్ (మార్క్సిస్టు) 2 స్థానాలకు పోటీ చేస్తున్నవి. మిగతా స్థానాలలో ఐక్యసంఘటన బలపరిచిన ఇండిపెండెంటులు పోటీచేస్తున్నారు.

గత సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఐక్యసంఘటనలు పోటీచేసిన విషయం పాఠకులకు విదితమే. అప్పుడు మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన గల ఐక్యసంఘటనకు 68, కమ్యూనిస్టు పార్టీ, బంగ్లా కాంగ్రెసుల నాయకత్వానగల ఐక్యసంఘటనకు 65 స్థానాలు లభించాయి.

1967 లో మార్క్సిస్టు పార్టీకి 44, బంగ్లా కాంగ్రెసుకు 34, కమ్యూనిస్టు పార్టీకి 16 ఫార్వర్డ్‌బ్లాక్‌కు 13 స్థానాలు లభించాయి.

ఈ మధ్యంతర ఎన్నికల్లో 280 శాసనసభ స్థానాలలో 139 ఫలితాలు ప్రకటించేటప్పటికే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 141 స్థానాలు ఐక్యసంఘటనకు లభించాయి.

కాంగ్రెసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల చంద్రసేన్‌తో సహా ఐదుగురు మాజీ

(మిగతా 2 వ పేజీలో)

'ఇంక మంత్రివర్గ విస్తరణ సమస్యలేదు'

మద్రాసు ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 13

తన మంత్రివర్గాన్ని యిప్పుడు తిరిగి విస్తృతంచేసే లేదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడు తెలియజేశారు.

పార్లమెంటరీ కార్యదర్శులనుకాని డిప్యూటీ మంత్రులనుకాని నియమించే ప్రతిపాదన ఏదైనావుందా అని పత్రికావిలేకరులు వేసిన ప్రశ్నలకు, అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని అన్నారు.

బడ్జెటు

1968-69 సంవత్సరం బడ్జెటును మార్చి మొదటివారంలో శాసనసభకు సమర్పించుకున్నట్లు అయన తెలిపారు

ఈ నెలాఖరిన ఢిల్లీలో జరిగే ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరవుతారా? అని చెప్పారు.

మద్య నిషేధ సమస్య

మద్య నిషేధం వల్ల ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో ఎట్టి మార్పు వుండదని అన్నారు.

"తెలంగాణా వక్తలకు, ఆంధ్ర విద్యార్థులు వ్యతిరేకం కాదు"

ఆంధ్ర, వెంకటేశ్వర విద్యార్థి సదస్సు ప్రతినిధి స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 13

ఆంధ్రప్రాంత విద్యార్థులు తెలంగాణా రక్షణల అమలుకు వ్యతిరేకం కాదని ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీ విద్యార్థుల సదస్సు ప్రతినిధి శ్రీ కృష్ణారావు స్పష్టీకరించారు.

యం. యల్. ఏ. క్వార్టర్సువద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రెండు ప్రాంతాలలో వేర్పాటు ధోరణులకు తావు వ్యతిరేకమని అన్నారు.

తెలంగాణాతోపాటు, రాయలసీమ, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కూడ ప్రత్యేకశ్రద్ధను చూపించవలసిందిగా ముఖ్యమంత్రికోరటం జరిగిందని శ్రీ రావు అన్నారు. ఆ విధంగా అయితేనే నిజమైన భావ సమైక్యతను, ఆర్థిక సమానత్వాన్ని సాధించగలమని అన్నారు.

ఏమైనప్పటికి ఆంధ్రప్రదేశ్ ఒక్కటిగానే వుండాలని అన్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నిటిలో 70 శాతం ఉద్యోగాలను ఆంధ్రప్రదేశ్‌కు రిజర్వు చెయ్యాలని. మిగిలిన 30 శాతాన్ని అన్ని తలపై అవార్డు పద్ధతి పూర్తిచేయాలని తాను ముఖ్యమంత్రిని

(మిగతా 2 వ పేజీలో)

రాజమండ్రి పేపర్ మిల్ కార్మికుల ఘన విజయం

ఒప్పందం కుదిరి సమ్మె విరమణ

రాజమండ్రి, ఫిబ్రవరి 12

రాజమండ్రి పేపర్ మిల్ కార్మికులు నిన్న ప్రారంభించిన సమ్మె ద్వారా విజయాన్ని సాధించటంతో నేడు సమ్మె విరమించారు.

సబ్‌కలెక్టర్, డి. ఎస్. పి. ల సమక్షాన మేనేజ్‌మెంటు వర్కర్ల యూనియన్ మధ్య పెద్దమనుషుల ఒప్పందం కుదిరింది.

శ్రీ సుబ్బారావును తిరిగి వెంటనే డ్యూటీలోకి తీసుకోవటానికి మేనేజ్‌మెంట్ అంగీకరించింది. ఎట్టి పగ సాధింపు చర్యలు చేపట్టనని అంగీకరించింది. (వి. వి.)

ఇజ్రాయిల్ ఘాతుకాలు

14 గురు అరబ్‌ల సజీవ సమాధి

ఉథాంట్‌కు ఇరాక్ నిరసన

బాగ్దాద్, ఫిబ్రవరి 12

అక్రమిత అరబ్ ప్రాంతాలలో ఇజ్రాయిల్ జరుపుతున్న పాశవిక చర్యలపై ఇరాక్ ప్రభుత్వం ఐ. రా. స. కు నిరసన తెలియచేసిందని బాగ్దాద్ రేడియో నేడు తెలిపింది.

ఇరాక్ విదేశాంగ మంత్రి అబ్దుల్ కరీమ్ అల్‌చెయి కాలీ ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు ఒక సందేశం పంపిస్తూ ఇజ్రాయిల్ అక్రమించుకొన్న ప్రాంతాలలో అరబ్‌లు జరిపిన ప్రదర్శనలకు ప్రతిగా 14 మంది అరబ్ పౌరులను సజీవంగా సమాధి చేసిందని విమర్శించారు.

గాజాలో పాఠశాల విద్యార్థినులపై కాల్పులకు ఒడిగట్టిన ఇజ్రాయిల్‌ను అయన విమర్శించారు.

తెలంగాణాలో శ్రీ భీమిరెడ్డి ప్రభృతుల పర్యటన

నేటి నుంచి

విజయవాడ, ఫిబ్రవరి 13

తెలంగాణా ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, తదితర ప్రతిపక్ష పార్టీల నాయకుల సంయుక్త పర్యటనలో ఈ క్రిందివారు పాల్గొంటారు.

ఫిబ్రవరి 14 న మిర్యాల గూడెంలో మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ యుతులు యస్. రాఘవరెడ్డి, (శాసనసభ్యులు) చల్లా సీతారామరెడ్డి ఫిబ్రవరి 16 వ తేదీన, ఫిబ్రవరి 21 వ తేదీన వరంగల్, సూర్యాపేట, నల్లగొండలలో జరిగే పర్యటనలో శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి (మార్క్సిస్టుపార్టీ శాసనసభ్యులు) పాల్గొంటారు.

కేంద్రప్రభుత్వంనుండి కాంగ్రెస్ వైదొలగాలి

ఎ.పి.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 13

గత సార్వత్రిక ఎన్నికలలో వలెనే యిప్పుడు జరిగిన మధ్యంతర ఎన్నికలలో కూడా బెంగాల్, బీహార్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్‌లలో ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారని ఎ.పి.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి నేడిక్కడ ఒక ప్రకటనలో తెలియచేశారు.

వైరాష్ట్రాలలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలను, అవినీతికర ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులద్వారా కాంగ్రెసు కూల్చదోసింది. ప్రజల దైన్యావస్థను ఎరివ్మరించడంలో విఫలమైన గత రెండు దశాబ్దాల కాంగ్రెసు పాలనను ఖండిస్తూ ప్రజలు తిరిగి తగిన సమాధానం యిచ్చారనిఅన్నారు.

నైతికంగాను, రాజకీయంగానూ, అప్రతిష్ట పాలైన కాంగ్రెసు కేంద్రంలో అధికారానికి అంటా అంటిపెట్టుకుంటుందా? అని ప్రశ్నించారు.

ప్రజాతీర్పును గౌరవించి, ప్రజాస్వామ్య సూత్రాలను కట్టుబడివుండే ఏ ప్రభుత్వమైనా ఇట్టి పరిస్థితిలో కేంద్రంలో అధికారంనుండి వైదొలగాలని సత్యనారాయణరెడ్డి డిమాండు చేశారు.

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం

మార్చి 13 న ప్రారంభం

హైదరాబాదు, ఫిబ్రవరి 13

ఆంధ్రప్రదేశ్ శాసనసభా బడ్జెట్ సమావేశాలు ప్రస్తుత కార్యక్రమం ప్రకారం మార్చి 13 నుండి ప్రారంభమై మార్చి 18 వరకు జరుగుతాయి.

బొంబాయిలో కర్ఫ్యూ తొలగింపుకు నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 13

బొంబాయిలో నేటిరాత్రి కర్ఫ్యూను ఉపసంహరించ నున్నట్లు పోలీసు అధికారులు నేటి మధ్యాహ్నం ప్రకటించారు.

ఏవియేషన్ ప్రొడక్షన్స్ నేడే చూడండి!
మూగనోము
డైరెక్షన్ డి. యోగానంద్
మాటలు డి. వి. నరసరాజు B.A.
సంగీతం
AVM PRODUCTIONS

రేపే ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	....	రాజకుమారి టాకీస్
గుంటూరు	....	శేషమహల్
నెల్లూరు	....	వినాయక సినిమా
భీమవరం	....	వెల్‌కం టాకీస్
ఏలూరు	....	పాండురంగా టాకీస్
రాజమండ్రి	....	మినర్వా టాకీస్
కాకినాడ	....	మెజిస్టిక్
విజయనగరం	....	అలంకార్
మచిలీపట్నం	....	సాగర్
కడప	....	రహత్

శ్రీచిత్రమూ ఫిల్మ్స్
రహస్యగూఢచారి 333
దర్శకత్వం: C. L. నాయుడు
నవరంగ — పూర్ణ టీమ్

భటిండా విద్యుత్ కేంద్రానికి టర్బో జనరేటర్

హైదరాబాదు, ఫిబ్రవరి 13

పంజాబులోని భటిండా థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకి 11,000కిలోవాట్లటర్బో జనరేటర్‌ను సరఫరాచెయ్యడానికి పంజాబు రాష్ట్రవిద్యుత్ బోర్డుతో చేసుకున్న ఒప్పందానికి తుది రూపం యివ్వబడినట్లు హైదరాబాదులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ నేడు ప్రకటించింది.

దాని భటిండా సిమారు చు 4 కోట్ల రూపాయలని అంటే కర్మాగార పరిశ్రమ జనరేటర్‌ను అందచేయవలసివున్నట్లు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ చేసిన ప్రకటనద్వారా తెలియవచ్చింది.

భటిండా సద్దుబాటికి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో గ్రాండ్ ట్రంక్ రైల్వే వెడుతున్నందు ఇన్ని స్థలం థర్మల్ పవర్ స్టేషన్‌కి సంబంధించి యివ్వబడుతుంది.

ఉర్దూ ఓటర్ల జాబితా ప్రచురించనందుకు వాకౌటు

హైదరాబాదు కార్పొరేషన్‌లో

హైదరాబాదు, ఫిబ్రవరి 12

ఉర్దూభాషలో పోలర్జాబితాలను ప్రచురించడంలో శ్రద్ధచూపనందుకు నిరసనగా హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం నుండి బిజెపి ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌కు చెందిన నలుగురు మునిసిపల్ కార్పొరేటర్లు శ్రీరామ్ ఆనూ సయీద్ నాయకత్వాన నిన్న వాకౌట్ జరిపారు.

1969-70 సంవత్సరం బడ్జెట్ పై చర్చకు కార్పొరేషన్ సర్వసభ్యసమావేశం జరిగింది.

బడ్జెటు ప్రతిపాదనలపైన చర్చ ప్రారంభించడానికి ముందు, వోటర్ల జాబితాలు ఉర్దూలోకూడా ప్రచురించాలని అబూసయ్యద్ తెలియజేశారు. దానిపై సంతృప్తికరమైన సమాధానం యివ్వకపోవడంతో, యితర పక్షాల సభ్యులతోబాటుఅబూసయ్యద్‌వాకౌటు జరిపారు.

ప్రత్యేక తెలంగాణా నినాదం ఖండన

ఎ.పి.టియు.సి. ప్రధాన కార్యదర్శిచే

హైదరాబాద్, ఫిబ్రవరి 13

అభివృద్ధి నిరోధక శక్తులు తమ స్వప్రయోజనాలకై ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని చేబట్టాయని యీ నెల 11 వ తేదీన కొత్తగూడెంలో ఆర్. టి. సి. ఉద్యోగుల సమావేశంలోను, కొత్తగూడెం, రామగుండములలో సింగరేణి బొగ్గుగని కార్మికుల సమావేశంలోను ఎ.పి.టి.యు సి. ప్రధానకార్యదర్శి శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

దోపిడీవర్గాన్ని ఎదుర్కోవాలంటే, కుల, మత, ప్రాంతీయ తత్వాలను విడనాడి, కార్మికులంతా ఐక్యంగా పోరాడాలనీ, తద్వారానే కార్మికవర్గానికి జరుగుతున్న అన్యాయంపోయి న్యాయం చేకూరుతుందనీ చెప్పారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికై తెలంగాణాలో ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ, విచ్ఛిన్నకర నినాదాలతో, వేర్పాటు ధోరణులతో ప్రజా ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పెట్టుబడిదారులు కార్మికవర్గ ద్రోహులు యీ నినాదాలు యిస్తున్నారనీ చెప్పారు.

సత్యనారాయణరెడ్డి యీ నెల 12 వ సాయంత్రవేళ ఆంధ్ర కుటుంబాలను పరామర్శించారు. ముఖ్యులతో ప్రసంగించారు.

ఆదేరోజు మధ్యాహ్నం భద్రాచలంలో అమాయకప్రజలపై పోలీసులుజరిపిన హింసాకాండను స్వయంగా దర్యాప్తుచేశారు.

దుర్ఘటనలకు కారకుడైన పోలీసుసబిన్‌స్పెక్టరుపై తక్షణచర్య తీసుకోవాలనీ, యీసంఘటనలపై న్యాయవిచారణ జరిపించాలనీ దర్యాప్తు అనంతరం శ్రీ రెడ్డిఒకప్రకటనలో డిమాండు చేశారు.

ఆదేరోజు సాయంత్రం ఖమ్మం అనుపత్రి ఉద్యోగుల యూనియన్ సమావేశంలో డాక్టర్ రాజబహదూర్‌గౌడ్, ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ సమావేశంలో సత్యనారాయణరెడ్డి ప్రసంగించారు.

ఖమ్మంలో కమ్యూనిస్టుపార్టీ పటిష్ఠంగా వుండడంవల్ల సంఘవ్యతిరేకశక్తులు అలరాడక వర్యంను ఏ మ్కు వగా కొనసాగింతలేక పోయాయనీ వారు తెలియచేశారు.

యు. పి. లో కాంగ్రెసుకు 208 స్థానాలు లభ్యం

లక్నో, ఫిబ్రవరి 12

ఉత్తర ప్రదేశ్ విధాన్ సభకు జరిగిన ఎన్నికలలో 420 స్థానాలలోను కాంగ్రెసుకు 208 స్థానాలు లభించాయి. ఇంకా ఎన్నిక జరగవలసిన అయిదు స్థానాలు కాంగ్రెసుకు లభిస్తేనే మెజారిటీ వస్తుంది.

కాంగ్రెసుకు 208 స్థానాలు మాత్రమే లభించగా, ప్రతిపక్షాలకు 212 స్థానాలు లభించాయి.

ప్రకటించిన ఫలితాల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వపార్టీగా ఎన్నికయింది. కాని 425 గురు శాసనసభ్యులున్న రాష్ట్ర శాసనసభలో పూర్తి మెజారిటీ వుండాలంటే కావలసిన 213 స్థానాలకు యిప్పటికి 208 స్థానాలు లభించాయి.

మరో అయిదు కొండప్రాంత నియోజకవర్గాల్లో తర్వాత పోలింగ్ జరుగుతుంది.

భారతీయ క్రాంతిదళ్ యిప్పటికి 98 స్థానాలు గెల్చుకుని రాష్ట్ర శాసనసభలో ద్వితీయ పార్టీగా నిలబడ్డాక వున్నది.

ఈరోజు ప్రకటించిన ఫలితాల్లో జన సంఘ్, యస్. యస్. పి. లకు ఇంతవరకు చెరో స్థానం లభించింది.

ఫిబ్రవరి 20 వ తేదీన కొండప్రాంత నియోజకవర్గాల ఫలితాలు తెలిపేవరకు భవిష్యత్ పరిస్థితి ఎలా వుంటుందో తెలియదు. ఈ నియోజకవర్గాలలో ఇప్పటికు కాంగ్రెస్ సభ్యులు గెలిచారు.

ఈరోజు గెలిచిన వారిలో మాజీ కాంగ్రెస్ మంత్రి శ్రీ యస్. పి. శర్మ వున్నారు.

ఒక్క ఓటుకూడా లేని బ్యాలెట్ పెట్టె

అర్రాహ్ (బీహారు) ఫిబ్రవరి 12

ఓట్లు లెక్కపెడదామనేఉద్యోగంలో ఒక బ్యాలెట్ పెట్టె తెరచిచూస్తే ఆ పెట్టెలో ఒక్కఓటుకూడా లేకపోవడం చూసి ఎన్నికల అధికారులు నివ్వెరపోయారు.

షాహాబాద్ జిల్లా సహస్ నియోజకవర్గంలోని 105 వ నెంబర్ కేంద్రానికి చెందిన ఈ బ్యాలట్ పెట్టెలో పోలైన ఓట్లు లెక్కపెట్టడానికి తెరచిచూస్తే పెట్టంతా ఖాళీగా వుంది. అందులో ఎవ్వరూ ఒక్క ఓటుకూడా వేయలేదు

మరొక విచిత్రం, అదే జిల్లాకు చెందిన సిరో నియోజకవర్గంలో ఒక ఓటరు తన ఓటు కాగితంమీద వేయదల్చుకున్న వారి పేరు గుర్తించక 'అంతా దొంగలే' అని రాశాడట!

పాడి గేదె పోయింది

అప్పగించినవారికి రు. 50 బహుమతి

ముంగకొమ్ములు, గోధుమవన్నె రాయ. అయిదు సళ్ళు వున్నవి. నాలుగు నెలల దూడతో సహా దొంగలు విప్పుకొని వెళ్ళారు. ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియచేస్తే రు. 50బహుమతి యివ్వబడును.

అడ్రస్:
దాసా సాంబిరెడ్డి,
కంతేరు అడ్డరోడ్డు (క్వారీ)
గుంటూరు జిల్లా.

టెండరు నోటీసు

ఇందు మూలముగా తెలియజేయుట ఏమనగా 4,500 (నాలుగు వేల ఐదు వందల మెట్రిక్ టన్నులు) లేక అధికము మోలాసిస్ కర్మాగారం [illegible] స్పిరిట్స్ లిమిటెడ్ [illegible] అనంతపూడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నుండి, ప్రభుత్వ సారా బట్టీ, కామారెడ్డి, పెట్రియాల్ విశాఖపట్నం జిల్లాకు సప్లయి చేయుటకు టెండరు చేసిన టెండర్లు కోరడమైనది. టెండర్లు, 25-2-60 3 గంటల వరకు తీసుకొనబడును. మరియు 25-2-60 నాడు జనరల్ మేనేజర్ ప్రభుత్వ సారాబట్టీ, నారాయణగూడ, హైదరాబాదువారు సీల్డు టెండర్లను 4 గంటలకు, ముస్తాబవుల యెదుటగాని వారి ప్రతినిధుల యెదుటగాని విప్పుదురు. మెట్రిక్ టన్ను యొక్క ధర ఈ క్రింద ఇవ్విన సంఖ్యలో ఉండవలెను.

ఈ క్రింది షరతులు ఉండును:

1. మోలాసిస్ కంట్రోలు ధరకు ఉండవలెను. సెలెక్టు అయిన కంట్రాక్టర్లకు మోలాసిస్ కంట్రోలు ఆర్డరు 1961 పట్టము క్రింద ఫ్యాక్టరీ నుండి కామారెడ్డి ప్రభుత్వ సారాబట్టీకి మోలాసెస్ అందజేయుటకు పర్మిట్ ఇవ్వబడును.

2. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు (మెట్రిక్ టన్ను ఒక్కింటికి.)

3. మాలు ఎక్కించుట, దింపుట (నింపు పోటు దింపుపోటు) (ప్రభుత్వ సారా బట్టీ కామారెడ్డి.)

4. కాయదు (లీకెజ్)

5. ప్రాంతీయ టాక్సులు (Taxes) మరియు తూకము ఖర్చులు

6. 15 రోజులు ముందుగా మోలాసిస్ కామారెడ్డిలో ఉండవలెను. (రోజునకు 23 నుండి 25 మెట్రిక్ టన్నుల చొప్పున.)

7. తూకము చేసిన తరువాత కామారెడ్డిలో తూకమునకు వచ్చిన మోలాసిస్‌నకు మాత్రమే ధర ఇవ్వబడును.

8. ధరకాస్తు దారులు, స్టేట్ బ్యాంక్, హైదరాబాదులో క్వింటాలుకు ఒక రూపాయి చొప్పున జనరల్ మేనేజరుగారి పేరుతో జమ చేయవలెను. అట్టి చలాను టెండరుకు జతపరచవలెను.

9. ఈ క్రింద సంతకము చేసినవారు టెండర్లను ఒప్పుకొనుట. ఒప్పుకొనక పోవుట హక్కును కలిగి యుండును.

10. ఇతర అవసరమైన వివరాలు జనరల్ మేనేజరు ప్రభుత్వ సారాబట్టీ, నారాయణ గూడ, హైదరాబాదు వారిని అడిగి పరిశీలనతో పొందవచ్చును. మరియు కంట్రాక్టుకు సంబంధించిన షరతులను, టెండరు పత్రములను కూడా జనరల్ మేనేజర్ వారివద్దనుండి పొందవలెను.

(వి. ఓటీకర్)
జనరల్ మేనేజర్,
ప్రభుత్వ సారాబట్టీ, నారాయణ గూడ,
హైదరాబాదు. 7-2-60

కేదార్‌దాస్ విజయం

పాట్నా, ఫిబ్రవరి 12

బీహారులోని జంషెడ్‌పూర్ నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు నాయకుడు కేదార్‌దాస్ 16530 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి సుధాభోర్వ్వ్ అహేరి (కాం) పై విజయం సాధించారు.

ఈ స్థానంలో తొమ్మిదిమంది అభ్యర్థులు పోటీ చేశారు.

కర్పూరి ఠాకూర్ గెలుపు

బీహార్ ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి అయిన శ్రీ కర్పూరీ ఠాకూర్ దర్భాంగ జిల్లాలోని తేజ్‌పూర్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాజేందర్ మెహతాపై 13 వేల ఓట్ల మెజారిటీతో గెలిచి తన స్థానాన్ని తిరిగి గెల్చుకున్నారు.

ఈ నియోజకవర్గంలో నలుగురు పోటీ చేశారు.

రాజమాత ఎన్నిక

హజారీబాగ్ జిల్లాలోని జరిదిహా స్థానంలో వెయ్యిఓట్ల మెజారిటీతో రాజమాత మహంకా మంజరి (రాంపూర్) జనసంఘ్ అభ్యర్థి శ్రీ సి. ఆర్. మెహతాపై గెలిచారు.

జనసంఘ్ మాజీ మంత్రి

భగల్పూర్ శాసనసభస్థానంలో జనసంఘ నాయకుడు, మాజీ వ్యవసాయ మంత్రి జస్టిస్ డి.కె. మిశ్రా తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామేశ్వర్ అగర్వాల్‌పై 13 వేల ఓట్ల అధిక్యతతో ఓడించారు.

నాల్గు రాష్ట్రాల్లోను కాంగ్రెసుకు మెజారిటీ రాని స్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

1967 సార్వత్రిక ఎన్నికల్లోను, తదుపరి పార్టీ ఫిరాయింపుల వల్లను అధికారంకోల్పోయిన పశ్చిమబెంగాల్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో ఏ ఒక్క రాష్ట్రంలోను తిరిగి ఈ మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీని సాధించలేక పోయింది.

కాంగ్రెసుకు మెజారిటీ రాగల అవకాశమున్నది ఒకేఒకరాష్ట్రం అది ఉత్తరప్రదేశ్. పోలింగ్ జరిగిన 420 స్థానాలలోను 208 స్థానాలను గెలుచుకున్నది.

ఫిబ్రవరి 20 వ తేదీన పోలింగ్ జరగనున్న ఐదు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకో గలిగితే 425 మంది సభ్యులుగల ఉత్తర ప్రదేశ్ శాసనసభలో ఒక్కసీటు మెజారిటీని దక్కించుకో గలుగుతుంది.

[illegible] కాంగ్రెస్ గెలుచుకుంది. నాలుగు స్థానాలలో దాగా మెజారిటీ వచ్చింది.

తనంతటతానుగా మెజారిటీ రాకపోయి నప్పటికి ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని న్యూఢిల్లీలోని అధికార వర్గాలు తెలుపుతున్నాయి. రేపు ఢిల్లీ రానున్న ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ సి. బి. గుప్తాతో కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఈ విషయాన్ని చర్చించనున్నది.

కొంతమంది ఇండిపెండెంట్లు కాంగ్రెసులో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర కాంగ్రెసు అగ్రనాయకులు చెబుతున్నారు. ఈమధ్యంతర ఎన్నికల్లో 18మంది ఇండిపెండెంట్లు గెలిచారు.

మిశ్రమ ప్రభుత్వానికి గుప్తా, చరణ్‌సింగ్‌ల ప్రాతికూల్యం

లక్నో, ఫిబ్రవరి 12

ఉత్తరప్రదేశ్‌లో మిశ్రమప్రభుత్వాల ఏర్పాటును కాంగ్రెసునాయకుడు శ్రీ సి. బి. గుప్తా, భారతీయ క్రాంతిదళ్‌నాయకుడు చరణ్ సింగ్‌లు నిరాకరించారు.

పార్టీ ఫిరాయింపుల వ్యక్తులతో ఏర్పడ్డ భారతీయ క్రాంతిదళ్ (బి. కె. డి.)తో కాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచదని శ్రీ గుప్తా చెప్పారు.

మరే పార్టీలోనైనా మిశ్రమ ప్రభుత్వం ఏర్పరచుతారా అన్న ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, "మిశ్రమ ప్రభుత్వాల అభిప్రాయానికి నేను వ్యతిరేకం" అన్నారు.

ఉత్తరప్రదేశ్ పరిణామాలను కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో చేపు ఢిల్లీలో చర్చిస్తానన్నారు.

అధిష్ఠానవర్గం మిశ్రమ ప్రభుత్వ అభిప్రాయాన్ని బలపరిస్తే మీ అభిప్రాయాన్ని మార్చుకుంటారా అన్న ప్రశ్నకు వేచి చూడండి అని జవాబిచ్చారు.

యు. పి. లో 12 మాసాల రాష్ట్రపతి పాలన తదుపరి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు గురించి ప్రధానరాజకీయ పార్టీలనాయకులు యోచిస్తున్నారు.

సంయుక్త విధాయక్ దళ్ ఇతరపక్ష ప్రభుత్వం ఏర్పాటుచేయాడుగా ప్రతిపక్షంలో కూర్చొనడాన్నే తాను ఎంచుకుంటానని చరణ్ సింగ్ చెప్పారు.

బి. కె. డి తోపాటు కాంగ్రెసేతర పార్టీల మిశ్రమ ప్రభుత్వం సుస్థిర ప్రభుత్వాన్నివ్వలేదని ఆయన అన్నారు.

బి. కె. డి. కాంగ్రెస్‌తో మిశ్రమ ప్రభుత్వం ఏర్పరుస్తుందా అన్న ప్రశ్నకు అది దీటిహిందరాని దిన్నారు.

గవర్నర్ ప్రకటన

ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం

పూల్పూర్‌లో కాంగ్రెస్ ఓటమిపై పరిశీలన

మాలవీయ సూచన

అల్లాహాబాద్, ఫిబ్రవరి 12

పూల్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవడానికిగల కారణాలను పరిశీలించి, పార్టీకి వచ్చిన దుర్గతుల నివారణకు నాయకత్వం గట్టిచర్యలు తీసికోవాలని, ఆ స్థానంలో ఓడిపోయిన మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ కోరారు.

చేసిన పొరపాటునుంచి పార్టీ గుణపాఠాలు

కాంగ్రెస్ తర్జనభర్జన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

మధ్యంతర ఎన్నికలు జరిగిన నాల్గురాష్ట్రాలలో ఏ రాష్ట్రంలోను కాంగ్రెస్‌కు ఏర్పాటైన మెజారిటీ రాకుండా పోవటంవల్ల కేంద్రంలో ప్రభుత్వం బలహీన పడుతుందనడానికి ఆస్కారం లేదని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అన్నారు.

పత్రికలవారితో ఇష్టాగోష్టిగా ఆయన మాట్లాడుతూ, 1967 ఎన్నికలకు, ఈమధ్యంతర ఎన్నికల ఫలితాలకు పెద్ద తేడాలేదని అన్నారు.

పంజాబ్‌లో కాంగ్రెస్ ఓటమికి కారణం

అకాలీదళ్ - జనసంఘ్ ఐక్యసంఘటన విజయవంతంగా పని చేయడంవల్ల పంజాబులో కాంగ్రెస్ ఓడిపోయిందని, కాంగ్రెస్ అగ్రనాయకులు భావిస్తున్నారు.

రాష్ట్ర కాంగ్రెసు అతిరథులంతా మట్టికరవటం అధిష్ఠానవర్గానికి దిగ్భ్రమ కల్గించింది.

రాష్ట్రంలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి సారథ్యం వహించిన కేంద్ర మంత్రి శ్రీ టి. టి. షా త్వరలో కాంగ్రెసు అధ్యక్షునికి, పార్టీ పరాజయ కారణాలు వివరిస్తూ ఒక నివేదిక సమర్పించుతారు.

నిరావేశ ధోరణి

బెంగాల్, బీహార్, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లలో ఏ ఒక్క రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌కి మెజారిటి రాకుండా పోవటాన్ని కాంగ్రెస్ నాయకులు ఎటువంటి ఆవేశం లేకుండా పరిశీలించుతున్నారు.

గత సాధారణ ఎన్నికల కంటే ఈదఫా పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా లేదులెమ్మని కొందరు సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు.

కాంగ్రెస్‌కు 2 శాతం ఓట్లు ఎక్కువ వచ్చాయని కొందరు సంబరపడుతున్నారు.

బెంగాల్ పరిస్థితి చూచి దిగ్భ్రమ

బెంగాల్లో కాంగ్రెసు పరాజయ పరంపరలు అధిష్ఠాన వర్గానికి దిగ్భ్రమ కల్గించాయి. ఇప్పుడు యిక బెంగాల్లో ఏమి చేయాలా? అని తలలు గోక్కుంటున్నారు.

నుగసుం చేయాలని తాను ఆతురతతో వున్నానని ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

శ్రీకాకుళం జిల్లాలో పెక్కురి సమీపంలో ఇటీవల రెండు గ్రూపుల మధ్య కొట్లాటలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

బెంగాల్లో ఐక్య సంఘటన విజయ పరంపర

1 వ పేజీ తరువాయి

మంత్రులు గెలిచారన్నది మాత్రమే కాంగ్రెసు పార్టీకి లభించిన సంతృప్తి.

అజయ్‌ముఖర్జీ కృతజ్ఞత

భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించేందుకు ఐక్యసంఘటన రెండు,మూడు రోజులలో సమావేశం కానున్నది.

ఐక్యసంఘటన నాయకులు శ్రీ అజయ్ ముఖర్జీ ఈ విషయం నేడిక్కడ చెప్పారు.

"విస్తృతమైన పద్ధతిలో ప్రజలకు సేవ చేయడానికి మరో అవకాశం ఇవ్వవలసిందిగా తాము ప్రజలను చేసిన విజ్ఞప్తికి ప్రజలు చూపిన గౌరవానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఆయన పత్రికలవారితో ఇంకా ఇలా అన్నారు: ప్రజాస్వామ్యం-సోషలిజం గురించి కబుర్లు చెప్పి కాంగ్రెస్ ఆ మార్గాన్ని విడిచి, దేశాన్ని అశాంతి అ.చులోనికిసు కెళ్ళింది.

సామాన్యమానవుని జీవనరీతి అనేకరెట్లు పెగింది. బ్రిటిషు పాలననాటికన్నా పెట్టుబడిదారీవర్గం బాగా పెరిగింది. సామాన్య మానవునికి ఐక్యసంఘటన ఒక క్రొత్త జీవనాన్నిస్తుంది.

ఐక్యసంఘటన సమావేశం

సుధీన్ కుమార్ ప్రకటన

ఎన్నికల ఫలితాల ప్రకటన పూర్తికాగానే ఐక్యసంఘటన సమావేశమౌతుందని ఐక్యసంఘటన కన్వీనర్ శ్రీ సుధీన్ ముఖర్జీ చెప్పారు.

ఐక్యసంఘటన ఫిబ్రవరి 14 న సమావేశం కాగలదని భావింపబడుతున్నది. ఆ సమావేశంలో నాయకుని ఎన్నుకొని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమను ఆహ్వానించవలసిందిగా గవర్నరుకు వర్తమానం పంపబడుతుందని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టు అభ్యర్థి 15 వేల మెజారిటీతో గెలుపు

బర్డ్వాన్ జిల్లాలో విభజన నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ అశ్వనీరాయ్, కాంగ్రెస్ అభ్యర్థిపై 15 వేల మెజారిటీతో గెలిచారు. ఈ స్థానం గతంలో కాంగ్రెస్ గెలుచుకున్నది.

అశ్వనీరాయ్	26.357
హజరా (కాం)	10,808
ఆర్. ఎన్. బెనర్జీ (లోక్‌దళ్)	871
ఎ. సి. దాదరి (ఎస్. పి. ఐ)	380

కోవార్ గెలుపు

మాజీమంత్రి శ్రీ హరేకృష్ణ కోనార్ (మార్క్సిస్టు) బర్డ్వాన్‌లోని కల్నా స్థానంలో 7 వేల మెజారిటీతో గెలిచారు. గతంలోకూడా

కోనార్	29,384
మోహ్(కాం)	22,188

మజుందార్ ఎన్నిక

దుర్గాపూర్ నియోజకవర్గంనుండి శ్రీదిలిప్ మజుందార్ (మార్క్సిస్టు), ప్రముఖ బి.ఎన్. టి. యు. సి నాయకుడు శ్రీ ఆనందగోపాల్ ముఖర్జీ (కాం)పై గెలిచారు.

మాజీమంత్రి గెలుపు

మాజీఐక్యసంఘటన మంత్రి శ్రీ చారు మహేశ్ సర్కార్ (బంగ్లాకాంగ్రెస్)నాడియా జిల్లాలోని తనహన్‌స్కాలి స్థానంలో శ్రీ ఎ. యం. బిస్వాస్ (కాం)పై గెలిచారు.

సర్కార్	25,957
బిస్వాస్	22,917

మరోమంత్రి ఎన్నిక

ఐక్యసంఘటన ప్రభుత్వంలో పశుసంక్షేమ మంత్రి శ్రీ కళీకాంత్ మైత్రా ఎస్. ఎస్. పి. నాడియా జిల్లాలోని తన కృష్ణనగర్ స్థానాన్ని తిరిగి గెల్చుకున్నారు. మెజారిటీ 9,000.

గూర్ఖాలీగ్‌కు మరో స్థానం

కాలింపాగ్ నియోజకవర్గంలో గూర్ఖాలీగ్ అభ్యర్థి శ్రీ పద్మలక్ష్మీసుబ్బా కాంగ్రెస్ అభ్యర్థిపై 4298 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

బాస్‌లో విల్సన్ వ్యతిరేక ప్రదర్శన

బాస్, ఫిబ్రవరి 12

పౌర సన్మానానికి యిక్కడికి వచ్చిన బ్రిటన్ ప్రధాని విల్సన్ కారుపై ప్లాస్టిక్ సంచులతో రక్తాన్ని పోశారు. మంచుమీద ఆత్రపా యుద్ధ నృత్యాలు చేశారు.

బయాఫ్రాలో వందలమంది చావడానికి వస్తులు వుండడానికి బ్రిటన్ కారణమంటూ 500 మంది బయాఫ్రా - పశ్చిమ జర్మనీ విద్యార్థులు యీ ప్రదర్శన జరిపారు.

చర్చలు

విల్సన్, పశ్చిమ జర్మనీ చాన్సలర్ డా॥ కీసింగర్‌ల మధ్య ప్రథమ సమావేశం జరిగింది. తూర్పు - పశ్చిమ దేశాల సంబంధాలు, నెఫ్ట్లాపేకియా, నాటోలతోసహా అనేక సమస్యలు చర్చించారు.

అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందంపై పశ్చిమ జర్మనీ సంతకం చేయని విషయం కూడా చర్చించారు.

ఎన్నికలు జరగాలా లేదా అన్నవిషయాన్ని నిర్ణయించాల్సింది. పశ్చిమ జర్మనీయేనని బ్రిటన్ విశ్వసిస్తున్నట్లు విల్సన్ నిర్మొహమాటంగా చెప్పారని బి. బి. సి. రేడియో తెలిపింది. ఇందుకు కీసింగర్ తన కృతజ్ఞతను తెలిపారు.

మార్క్సిస్టు అభ్యర్థి గుహ

రైనా స్థానంలో మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ఎంగాగోపాల్ గుహ మాజీ పి. డి. పి. కాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వంలో మంత్రి అయిన దశరథిలాహాపై గెలుపొందారు.

భీర్‌భోలా స్థానంనుండి శ్రీ నిఖిల్‌దాస్ (ఆర్. ఎస్. పి) శ్రీ అజిత్‌కుమార్ పంజా (కాం)ను ఓడించారు.

గూర్ఖాలీగ్ ప్రధాన కార్యదర్శి

గూర్ఖాలీగ్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐక్యసంఘటన మంత్రి అయిన శ్రీ డి. పి. రాయ్ 4 170 మెజారిటీతో దార్జిలింగ్ స్థానంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఓడించారు. గతంలో కూడా ఆయన ఇక్కడే గెలిచారు.

నిరంజన్ గెలుపు

శ్రీ నిరంజన్ ముఖర్జీ (మార్క్సిస్టు) బెహాలా తూర్పుస్థానంలో కాంగ్రెస్‌అభ్యర్థిపై 13,222 ఓట్లమెజారిటీతో గెలిచి తనస్థానాన్ని తిరిగి గెలుచుకున్నారు.

మాజీ కాంగ్రెస్ మంత్రి రెండు స్థానాల్లో ఓటమి

మాజీ కాంగ్రెస్‌మంత్రి అతుల్‌ఘోష్ ముఖాతో కాంగ్రెస్‌పార్టీనుండి ఫిరాయించి, తదుపరి ఆ పార్టీనుండికూడా ఫిరాయించిన శ్రీ కజంబలిమిర్జా - లాల్‌గోలా, ముర్షీదాబాద్ నియోజకవర్గాలలో పోటీచేసి రెండింటిలోను ఓడిపోయారు.

లాల్‌గోలాలో 12 వేల తేడాతోను, ముర్షీదాబాద్‌లో 2 216 ఓట్లతేడాతో ఓడిపోయారు.

కమ్యూనిస్టు అభ్యర్థి ఈలామిత్ర ఘనవిజయం

ఐక్యసంఘటన అభ్యర్థి శ్రీమతి ఈలా మిత్ర (కమ్యూనిస్టు) మాదికొట్లనుంచి, ముర్కోణపుపోటీలో శ్రీ పి. కె. సర్కార్ (కాం)పై 10 వేల ఓట్లమెజారిటీతో గెలుపొందారు.

శ్రీమతి మిత్రా	31,841
శ్రీ సర్కార్	21,646

శ్రీ సుశీల్ కుమార్‌ధారా గెలుపు

మహిషాదల్ నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు ఐక్యసంఘటన మాజీ పరిశ్రమలమంత్రి శ్రీ సుశీల్‌కుమార్ ధారా శ్రీ సారాసింధుసామంత(కాం)పై ముఖాముఖి పోటీలో గెలుపొందారు.

చారంపీ నియోజకవర్గంలో మాజీ కాంగ్రెసుమంత్రి శ్రీ సిద్ధార్థశంకరరాయ్ శ్రీ అనంతలాల్‌సింగ్ (ఇండి) గెలుపొందారు.

హరిసుమణచౌబె వోటమి

జర్గపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నారాయణ్ చౌబేపై శ్రీ గయాన్‌సింగ్ షొహన్‌పాల్ (కాం) విజయం సాధించారు.

శ్రీ షొహన్‌పాల్	23,230
శ్రీ చౌబే	18,475

జైనిలాల్ గెలుపు

ఇతిహార్ (వ. దినాజ్‌పూర్) నుంచి పోటీ చేసిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బి. ఎల్. దుర్జీపై శ్రీ జైనిలాల్ (కాం) గెలుపొందారు.

శ్రీ ప్రేమ్‌ధాఫా విజయం

నిరిగురి (దార్జిలింగ్) నుంచి పోటీచేసిన హూర్కాలీగ్ అభ్యర్థి శ్రీ ప్రేమ్‌ధాఫా, శ్రీ అరుణ్‌కుమార్ మైత్రా (కాం) పై విజయం సాధించారు.

నిరంజనదాస్ గుప్తా గెలుపు

ఐక్యసంఘటన మాజీమంత్రి శ్రీ నిరంజన దాస్‌గుప్తా (మార్క్సిస్టు) తొల్లిగంగ నుంచి శ్రీ పి. కె. దాసగుప్తా (కాం) పై 16 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

కమ్యూనిస్టు అభ్యర్థి కె. సి. ఘోష్ విజయం

నిద్దుపూర్ నియోజకవర్గంనుంచి పోటీ చేసిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. సి ఘోష్ 5 వేల ఓట్ల మెజారిటితో కాంగ్రెసు అభ్యర్థిపై గెలుపొందారు.

నిమాయ్‌చంద్ మారమ్ గెలుపు

మాల్దాజిల్లా షబీదపూర్ నియోజకవర్గం నుంచి, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నిమాయ్ చంద్‌మారమ్ ముక్కోణపు పోటీలో శ్రీ బలాయ్‌మారమ్ (కాం) పై విజయం సాధించాడు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కార్యదర్శి ఓటమి

రఘునాథ్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సౌరేంద్ర - మోహన్‌మిశ్ర, శ్రీ మహ్మద్ ఆలీ (ఇండి) చేతిలో ఓడిపోయారు.

శ్రీ సోమరాజిత్ బెనర్జీ ఓటమి

మాజీ ఐక్యసంఘటన మంత్రి శ్రీ కాళీకాంతామిత్రా క్రిష్ణనగర్ నియోజకవర్గంలో శ్రీ సోమరాజిత్ బెనర్జీ (కాం) పై విజయం సాధించారు.

హైదరాబాద్ జిల్లాపరిషద్‌కు చెందిన 32 సంవత్సరాల హ్యూనీ ఒకడు నేడు చాక్కిరాల్ మూడవ అంతస్థునుండి దూకి మరణించాడు. ఇది అత్మహత్య అయి ఉండొచ్చునని పోలీసులు భావిస్తున్నారు.

పంజాబ్ మధ్యంతర ఎన్నికల ఫలితాలు

పార్టీ	పోటీచేసిన స్థానాలు	గెలుపొందిన స్థానాలు	పోలైన ఓట్లు	శాతం
కాంగ్రెసు	102	38	18 34,569	39.28
అకాలీదళ్	65	43	13 81,916	29.59
జనసంఘ్	29	8	4,12,623	8.84
కమ్యూనిస్టు	28	3	2,11 889	4.54
మార్క్సిస్టు	10	2	1,44,610	3.10
ఎస్. ఎస్. పి.	7	2	39 103	0.84
స్వతంత్ర	6	1	42 649	0.91
పి. ఎస్. పి.	3	1	23 617	0 51
ఆర్. పి. ఐ	22	0	51,148	1.10
జనతాపార్టి	14	1	66,088	1.41
ఆర్. పి. ఐ. [అంబేద్కర్]	10	0	21 328	0 40
ఇండిపెండెంట్లు	75	4	59,899	9.42

మిగిలిన ఒక నియోజకవర్గంలో పోలింగ్ మార్చి 2 వ తేదీన జరుగుతుంది.

యు. పి. లో జనసంఘ్ పరాజయం

రాష్ట్ర జనసంఘ్ కార్యదర్శి ఒప్పుకోలు

లక్నో, ఫిబ్రవరి 13

యు. పి. మధ్యంతర ఎన్నికల్లో తమ పార్టీ విజయం పొందినదని అంగీకరించటానికి తనకు అభ్యంతరంలేదని రాష్ట్ర జనసంఘ్ కార్యదర్శి శ్రీ నానా దేశముఖ్ అన్నారు.

"ఓటమిని అంగీకరిస్తున్నాం. భవిష్యత్ కోసం ప్రయత్నిస్తాం" అని ఆయనఅన్నారు.

కమ్యూనిస్టులతో మినహా మిగతా అన్ని పార్టీలతో ప్రభుత్వ స్థాపనకు జనసంఘ్ కోర్చుతుందని అన్నారు.

మిశ్రమ ప్రభుత్వ ఏర్పాట్లకు యస్. యస్. పి. ఆత్రత

రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వ స్థాపనకు ప్రతిపక్ష పార్టీలు వెంటనే ప్రయత్నాలు ప్రారంభించాలని సంయుక్త సోషలిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ రామ్ శంకర్ గుప్తా కోరాడు.

ఏది ఏమైనా కాంగ్రెసునుఅధికారంలోకి రానీయరాదని చెప్పాడు. నిర్దిష్ట కనీస కార్యక్రమం పై పనిచేసే కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడినా యస్. యస్. పి. బలపరుస్తుందని అన్నారు.

కాంగ్రెసేతర పార్టీల దూరదృష్టి లోపం, సంయుక్త విధాయకదళ్ ప్రభుత్వ వైఫల్యాలు కాంగ్రెస్‌కు హెచ్చు స్థానాలు రావటానికి కారణమని ఆయన అన్నారు.

ఇలా వుండగా యు. పి. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. త్రిపాఠి రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల అనంతర పరిస్థితి గురించి సమాలోచనలు జరుపుతున్నారు.

బి. కె. డి. విజయానికి కారణం

యు.పి. మధ్యంతర ఎన్నికల్లో భారతీయ క్రాంతిదళ్‌కు హెచ్చు సీట్లువచ్చి, జనసంఘ్ పడిపోవడానికి కారణం, చరణసింగ్ వర్గం సాగించిన కుంతత్వ, మతతత్వ ప్రచారమేనని మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వి. కె. సుక్కు (జనసంఘ్) అన్నారు.

బి. కె. డి. ప్రచారం ఒకరకంగా కాంగ్రెస్‌కు మేలు చేసిందని అన్నారు.

మధ్యంతర ఎన్నికల్లో విదేశీహస్తం ఉన్నదని చెప్పటానికి రుజువులు లేకపోయినా క్రాంతిదళ్ ఎన్నికలకోసం ఖర్చు పెట్టిన మొత్తాలు ఎక్కడినుంచి వచ్చినవో చెప్పాల్సి వుంటుందని అన్నారు.

రాజస్థాన్ కరువు పనులకు రు. 5 కోట్లు

జైపూర్, ఫిబ్రవరి 13

వచ్చేనెలలో రాజస్థాన్‌లో కరువు సహాయ కార్యక్రమాలను ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రివర్గం రు. 5 కోట్లను కేటాయించింది.

ఇందులో రు. 4.55 కోట్లను కరువు పనులకోసం. రు. 25 లక్షలు మంచినీటి సరఫరాకు. 15 లక్షల రూపాయలు పశుగ్రాస సేకరణకు వెచ్చిస్తారు.

ఉత్తరప్రదేశ్ ఫలితాల వివరాలు

మొత్తంనియోజకవర్గాలు 425
ఇంతవరకు ప్రకటించినవి 426

| పార్టీలు | గెలిచిన సీట్లు | పోటీచేసిన సీట్లు

"ఆంధ్ర సమైక్యతను నిలబెట్టండి"

సర్వోదయ శాంతి సుహృద్భావ సమితి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 13

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజల్లో శాంతి, సుహృద్భావాన్ని పెంపొందింపజేయుటకై ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయమండల్ అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షతన అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయబడింది.

ఈ కమిటీలో శ్రీయుతులు ప్రభాకర్‌జీ కోదాటి నారాయణరావు. డా. వెంపటి సూర్యనారాయణ, యు. కేశవరావు, తంగిరాల రాఘవరావు, డా॥ కె వెంకటరామకృష్ణ, డా॥ టి. వి. ఎస్. పలపతిరావులు ఉన్నారు.

ఆంధ్రసమైక్యతను నిలబెట్టాల్సిందిగాను, జాతీయ విచ్ఛిన్నకర శక్తుల ధోరణులను అరికట్టాల్సిందిగానూ, యీ సమితి అఖిలాంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రశాలివాహన సంఘ విజ్ఞప్తి

తెలంగాణాలో అరాచకాలకు ముఖ్యకారకు లెవరో విచారించి వారిపై తగిన దర్యాప్తునకోవాల్సిందిగా ఆంధ్ర రాష్ట్ర శాలివాహన (కుమ్మరి) సంఘాధ్యక్షులు శ్రీ పాలకొలను సోమేశ్వరరావు ముఖ్యమంత్రిని కోరుతున్నారు.

తెలంగాణాలో వున్న ఆంధ్రులకు రక్షణ కల్పించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

సూజివీడు విద్యార్థుల నిరాహారదీక్ష

సూజివీడులో ఈ నెల 6. 7. 8 తేదీల్లో విద్యార్థులు అంచలవారీ నిరాహారదీక్ష జరిపారు.

ఈ నెల 10 వ తేదీన జరిగిన నిరాహారదీక్షలో జి. ఎస్. ఆర్ ఎ. భాస్కరశాస్త్రి ఎం. వి. మోహన్. ఎం. వి. ప్రసాద్ ఖ. కేశవరావు. టి. బజాక్ న్యూటన్. ఎం. వి. శేఖర్. వి.బల రామకృష్ణ. విజయకుమార్‌లు పాల్గొన్నారు.

శ్రీ తిరుమలరావు ప్రభృతుల సంయుక్త ప్రకటన

సూర్యాపేట, ఫిబ్రవరి 13

రాష్ట్రంలోని ప్రజాస్వామిక శక్తులు బాధ్యతగల రాజకీయపార్టీలు ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడుటంలో బాధ్యతలు స్వీకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, శ్రీ యుతులు సి. తిరుమలరావు (సూర్యాపేట) లక్కరాజు పాండు (తాలూకా వెనుకబడిన తాతుల సంఘ అధ్యక్షుడు)ఒక సంయుక్త ప్రకటన చేశారు.

తెలంగాణా. ఆంధ్ర ఉభయ ప్రాంతాల్లో అల్లర్లు. తెలంగాణా రక్షణ సమస్యలన్నవుమలకు నష్టం కలిగించేందుకే దారి తీశాయని వారు ప్రకటనలో పేర్కొన్నారు. కమలాపురాన్ని నిరోధిస్తూ సమైక్యతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

మాచర్లలో శ్రీ కె. కోటయ్య అరెస్టు

మాచర్ల, ఫిబ్రవరి 13

తెలంగాణాలో ఆంధ్రులను బాధలు పెట్టటను విమర్శిస్తూ, మాచర్ల స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ కర్పూరపు కోటయ్య, ప్రకటించిన కరపత్రంలో కొన్ని ఆక్షేపణకరమైన విషయాలు వున్నవని ఐ. సి. పి. 153 (ఎ) 504. 506. సెక్షన్‌కింద మాచర్ల పోలీసు స్టేషన్ ఎస్.ఐ. వెంకటేశ్వరరావు. సి.ఐ.డి. బ్రాంచీవారి ఆదేశంమేరకు ఈ నెల 10 వ తేదీన అరెస్టుచేశారు.

ఈనెల 11 తేదీ వరకు రిమాండులో వుంచి గురజాల పస్టుక్లాస్ మేజస్ట్రీటు వద్ద హాజరు పరిచారు. (వి.వి.)

మాచర్లలో వేసెక్టమీ శిబిరం

మాచర్ల, ఫిబ్రవరి 13

మాచర్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ నెల 6 వ దీన 41 వేసెక్టమీ ఆపరేషనులు జరిగాయి. ఈ శిబిరమును చూచుటకు గుంటూరుజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు బి. మహంతి, గుంటూరు జిల్లా కుటుంబనియంత్రణ అధికారి డాక్టరు జి. నాగేశ్వరరావు వచ్చారు. (వి. వి.)

దుగ్గిరాలలో శ్రీ పర్వతనేని అప్పయ్య మృతి

తెనాలితాలూకా కమ్యూనిస్టు సమితి సంతాపం

తెనాలి, ఫిబ్రవరి 13

తెనాలి తాలూకా దుగ్గిరాలలో శ్రీ పర్వతనేని అప్పయ్య (50) ఈ నెల 4 వ తేదీన దుగ్గిరాలలో మృతిచెందారు.

వీరు ఆ గ్రామంలో కమ్యూనిస్టు అభిమానిగా గత 15 సంవత్సరాలనుండి కమ్యూనిస్టుపార్టీకి అండదండగా యుంటున్నారు. వీరు కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడ్డారు. ఆయనకు 9 మంది పిల్లలు. ఆ రోజు వీరు మరణించారని తెలియగానే 200 మంది కార్మికులు పెద్ద ఊరేగింపుతో తీసుకెళ్ళి దహనసంస్కారం గావించారు. ఆయన మృతికి తాలూకా కమ్యూనిస్టుసమితి గాఢ సంతాపం తెలియజేస్తూ వీరి కుటుంబానికి సానుభూతి అందచేసింది.

ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన

సంజీవరెడ్డి ముఠా గూండా చర్యలే బెల్లంపల్లి దుర్ఘటనలకు కారణం

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

రాష్ట్రజాతీయ ట్రేడ్‌యూనిన్ కాంగ్రెసులో ఒకవర్గానికి నాయకుడైన శ్రీ జి సంజీవరెడ్డి అనుయాయులు శ్రీ పతిరావు, రఘురాములు తదితర గూండాలు కంపెనీ మేనేజ్‌మెంటు నుండి తమ సంఘానికి గుర్తింపు పొందేందుకై, ఆంధ్ర తెలంగాణా విభేదం సాకుగా అడ్డంపెట్టుకొని బెల్లంపల్లి (రామకృష్ణాపురం) కాలరీస్ కంపెనీ ఆఫీసర్ల యింటిపైకి దాడి చేయించారు. అంతకుమునుపే బెల్లంపల్లి అల్లర్లకు ఆంధ్ర తెలంగాణా విభేదాలు కారణం కాదని ఆ ప్రాంతం పర్యటించిన మా ప్రత్యేక విలేకరి తెలియజేస్తున్నారు.

ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం. ఇల్లెందు. కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని. ఆదిలాబాదుజిల్లాలోని బెల్లంపల్లి ప్రాంతం పారిశ్రామికప్రాంతం. హైదరాబాద్ తర్వాత ఇంతకు మునుపే తెలంగాణాలో పారిశ్రామిక ప్రాంతాలులేవు

మందమర్రి (కల్యాణఖని) బెల్లంపల్లి రామకృష్ణాపురం, ఈ మూడు ప్రాంతాలను బెల్లంపల్లి పారిశ్రామిక ఏరియాగా ఎంచుతారు. ఇప్పటదాదాపు 11 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో 1500 మించి ఆంధ్ర ప్రాంత కార్మికులు. ఈ 11 వేలమంది కార్మికులలో అత్యధిక సంఖ్యాకులు సింగరేణీ కాలరీస్ వర్కర్స్ యూనియన్‌లో సభ్యులుగా యున్నారు

సింగరేణి కాలరీస్ మజ్దూర్ సంఘ్ కాందూరు కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ అనే రెండు సంఘాలు జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధింపబడి పేరు వేరుగా పనిచేస్తున్నవి.

మజ్దూర్ సంఘ్‌కు మందమర్రికి చెందిన భూస్వామి శ్రీపతిరావు స్థానిక గూండా రఘురాములు నాయకులు. ఈ సంఘం శ్రీ జి. సంజీవరెడ్డి వర్గానికి చెందినది. ప్రత్యేక తెలంగాణా వాదం లేవనెత్తిన బొక్కారావువెనక వీరంతా సమీకృతమై యున్నారు.

తాండూరు కోల్‌మైన్ లేబర్ యూనియన్‌కు శ్రీ నాగయ్యరెడ్డి నాయకుడు. ఈ సంఘం రాష్ట్రశ్రేణిలో జి. వెంకటస్వామి గ్రూపుకు చెందినది. రాష్ట్ర రాజకీయ రంగంలో మంత్రి జె. వి. నర్సింగరావు ముఠాగా వ్యవహరిస్తున్నారు.

బొక్కారావు, నరసింహారావు ముఠాలు

ట్రేడ్ యూనియన్ రంగంలోనూ. రాష్ట్ర కాంగ్రెసు రాజకీయాల్లోనూ ప్రవేశించిన ముఠా రాజకీయాలు బెల్లంపల్లి (రామకృష్ణాపురం) కాల్వల వరకు దారి తీశాయి. అంతేగాని ఆంధ్ర, తెలంగాణా విభేదాలు యిప్పుడు ప్రత్యక్షంగా కానరావటంలేదు. ఇప్పుడు కార్మికుల్లో ఆ పట్టింపులు ఏవీ లేవు. తమనునిత్యం దోపిడీ చేస్తున్న కంపెనీ మేనేజ్‌మెంటుకు వ్యతిరేకంగా 1 వ తారీఖు వరకు ఇరు ప్రాంతాలకు చెందిన కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

గోదావరి ఖనిలో పట్టణ కాంగ్రెసు తరఫున గీత కార్మికులు ఎక్కువ మంది ఇక్కడికువచ్చి స్థిరపడ్డారు. వీరిలో అత్యధికులు గతంలో రఘురాములు వెనుక ఉన్నవారే. రఘురాములు రౌడీయిజంద్వారా సంభవించిన కేసుల్లో ఇటుక్కొని తుదకు శ్రీపతిరావు గ్రూపులో చేరారు. సంజీవరెడ్డి గ్రూపుకు చెందిన శ్రీపతిరావు, రఘురాములు గూడా గతంలో వేర్వేరుగా యుండేవారు.

సంజీవరెడ్డి ప్రోద్బలంతో కమ్యూనిస్టులను ఎదుర్కొనేందుకు జి. వెంకటస్వామి గ్రూపునుండి తట్టుకొనేందుకు శ్రీపతిరావు. రఘురాములు ఇటీవల ఏకమయ్యారు. భూస్వామి అయిన శ్రీపతిరావుకు గూండాదర్యలు సాగించేందుకు మనిషి అవసరమయ్యాడు. సంజీవరెడ్డి నాయకత్వానగల ఈ మజ్దూర్ సంఘ్ బ్రాంచికి కార్యదర్శిగాయున్న రఘురాములు పోలీసుల నిఘాలోయున్న కె.డి. అని గుర్తించి నవుడు ట్రేడ్‌యూనియన్ ఉద్యమాన్ని ఏ స్థాయికి దిగి జార్చారో అవగతం కాగలదు.

రహస్య సమావేశాలు

ఈస్థితిలో ఫిబ్రవరి 4వ తేదీ లూటీలు గృహదహనాలు చేయించుటకు ప్లాను తీసుకున్న సంజీవరెడ్డి ముఠా అమలాపురం ప్రాంతానికి చెందిన కార్మికులను గూడ సేకరించింది. 3 వ తారీఖు రాత్రి రఘురాములు రహస్య సమావేశం జరిపి పథకం రూపొందించారు.

ఈ దాడుల సమయములో తమకున్న పాత పగను తీర్చుకొనేందుకు రఘురాములు తన వెంటవచ్చిన అమలాపురం కార్మికుల కొందరిని కొట్టించాడు.

ఈ అల్లర్లకు మరొక ప్రధానమైన కారణమున్నది. బొక్కారావుకు, మంత్రి జె. వి. నర్సింగరావుకు వున్న ముఠా తగాదాలు అల్లర్ల రూపంలో ఇప్పుడు పెరిగినట్లు కాయి

ఫిబ్రవరి 4 వ తారీఖు ఉదయం మంత్రి జె. వి. నర్సింగరావు మంచిర్యాల (కల్యాణ ఖని రామకృష్ణాపురం సందర్శించి ఆంధ్ర ప్రాంతం వారిలో ఏర్పడిన భయ సందేహాలను నివృత్తి చేసేందుకు కృషి చేశారు. తగు రక్షణ కల్పిస్తామని హామీ యిచ్చారు.

స్థానికప్రజల శాంతి కృషి

అంతకు ముందు బెల్లంపల్లిలో కొందరు దుండగులు గూండాయిజానికి తలపడినపుడు స్థానిక ప్రజలు. కార్మిక నాయకులు ఎదిరించి వారి ఆట కట్టించారు. ఈ గూండాలు కూడా బొక్కారావు గ్రూపుకు చెందినవారే. ఇందుద్వారా ఏర్పడిన ఆందోళనను మంత్రి నర్సింగరావు నివృత్తి చేసేందుకు వెళ్ళారు. రామకృష్ణాపురం నుండి మంత్రి జె. వి. నర్సింగరావు తిరిగివచ్చిన గంటలోనే సంజీవరెడ్డి. బొక్కారావుల ముఠా అమానుషత్వానికి తలపడింది.

"ఈ బోడిగాడు రక్షణ కల్పిస్తాడా? ఎట్లా కల్పిస్తాడో చూస్తాం" అంటూ ఈ ముఠా బహిరంగంగా కేకలు పెడ్తూ విధ్వంసానికి తలపడ్డారు. తెలంగాణాకు అన్యాయం జరిగిందని విద్యార్థులు సాగిస్తున్న ఆందోళనను, బొక్కారావు, సంజీవరెడ్డి వర్గం ఉపయోగించుకొన్నది. పైగా రామకృష్ణాపురంలో కల్లు అంగడి కంట్రాక్టరుకు జె. వి. నర్సింగరావు మనిషి. ఇతను తెలంగాణా ప్రాంతంవాడే. ప్రభుత్వంలోనే కల్లు అంగడి దోచారు. వారి లారీని కొల్లగొట్టారు. దాదాపు రెండు వందలమంది బాగా బ్రాగి వళ్ళు తెలియని స్థితిలో తమకు తోచినదల్లా చేశారు.

పోలీసుల నిర్లక్ష్యం

కల్లు అంగడి దోస్తున్నా, ఆంధ్ర హోటల్లురెండు, ఒకకేరళహోటలు దహనం చేస్తున్నా కంపెనీలో అండర్ మేనేజరైన కృష్ణారెడ్డి ఇల్లు లూటీచేస్తున్నా పోలీసులేమీ పట్టించుకోకుండా చూస్తూ ఉండిపోయారు.

తుదకు అండర్ మేనేజర్ కృష్ణారెడ్డి తల్లి 60 ఏళ్ళ శ్రీని అవమానం గావించేందుకు తలపడినపుడు మాత్రమే పోలీసులు జోక్యం చేసుకొని కాల్పులు చేశారు.

కాల్పులతర్వాతగనులలో పనులు బంద్ అయ్యాయి; ఉద్రిక్తత పెరిగింది. ప్రధానంగా రామకృష్ణాపురం ప్రాంతంలోనే ఇది సంభవించింది. ఆంధ్ర ప్రాంత కార్మికులు భయపడిపోయి - కాలరీస్ కంపెనీ భవనాల్లోతలదాచుకొంటున్నారు. ఈ రోజూహ ఈ ప్రాంతంలో ఆంధ్ర ప్రాంత కార్మికులు భయపడుతున్నారు.

అయితే స్థానిక కమ్యూనిస్టునాయకులు ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీకుమార స్వామి తదితరులు అన్నిగనులప్రాంతంలో పర్యటించి సంజీవరెడ్డి ముఠా సృష్టించిన వివాదాలు మొలకెత్తకుండా నివారించగలిగారు.

నిర్వాసితులుగా కంపెనీ భవనాల్లో తలదాచుకొనే ఆంధ్రప్రాంత కార్మికులుగాని, లేక ఇతరులుగాని శ్రీపతిరావును గురించే ఆందోళన చెందుతున్నారు. పోలీసులు ఇంతవరకు గూండాలను, వారి నాయకులైన శ్రీపతిరావు, రఘురాములను అరెస్టు చేసి కేసు పెట్టకపోవడం మూలకంగా వారు చేసిన నేరంనుండి తప్పించుకొని మరల దాడులు ప్రారంభమవుతాయనే భయం ఆంధ్రప్రాంత కార్మికులలో కనిపిస్తూంది. కంపెనీఅధికారులుగాని. పోలీసు అధికారులుగాని ఎంతరక్షణ యిస్తామన్నా కార్మికులు నమ్మడంలేదు. నేరస్తులు తప్పించుకు తిరుగుతున్నందున మరల వాడికి సన్నద్ధమౌతారనే ఆందోళన వ్యక్తపడుతున్నాడు.

ఫిబ్రవరి 6 వ తేదీ పటనల తర్వాత శ్రీపతిరావు, రఘురాములు హైదరాబాదు ఉడాయించినట్లు వుకాన్లు వ్యాపించి వున్నాయి. బొక్కారావు. శ్రీ జి. సంజీవరెడ్డి అండదండలున్న వీరిపై యీ ప్రచారం తర్కమేమంటుందా?

గూండాలకు ఇప్పటికీ స్వేచ్ఛ

ఈ ప్రశ్నకు వచ్చే సమాధానంపైననే యీ ప్రాంతంలో శాంతి నెలకొంటుంది.

"తమపై దాడి శ్రీపతిరావు చేయించినా తిరిగి ఆయన యూనియన్‌లోనే మేము సభ్యులుగా ఉండాల్సివస్తుందని" కార్మికులు కొందరు చెప్పిన మాటలు పరిశీలిస్తే ఎంతటి నిస్సహాయ స్థితిలో వారున్నారో అవగతం కాగలదు.

ఇందుకు కార్మికులు ఒక్కటే చెబుతున్నారు. శ్రీపతిరావు గూండాలు తమపై గతంలో దాడిచేసి బలవంతంగా వారి సంఘంలో సభ్యులుగా చేర్పించుకొనే వారని - ఈ విషయమై పోలీసులకు రిపోర్టు యిచ్చినా పట్టించుకోక శ్రీపతిరావును పోలీసులు బలపర్చేవారని చెబుతున్నారు.

ఫిబ్రవరి 4 న కాల్పులు జరిగిన తర్వాత కూడా శ్రీపతిరావు రంగంలోనికివచ్చి - కాలరీస్ ప్రాంతంనుండి పోలీసులను వెళ్ళిపొమ్మని - లాఠీఛార్జీ - కాల్పులు సాగించవద్దనుకు సర్కిల్ ఇన్‌స్పెక్టరును దబాయించాడంటే - అతని రావణాసుర రాజ్యం స్పష్టపడగలదు.

నిస్స్వార్థ దీక్షతో ప్రజాసేవ చేసిన వ్యక్తి శ్రీ సత్యనారాయణ

బొమ్మలూరు సంస్మరణ సభలో పలువురి జోహార్లు

గుడివాడ, ఫిబ్రవరి 13

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, బొమ్మలూరులో ప్రముఖ కమ్యూనిస్టు, చిత్రకారుడు అయిన శ్రీ వాడపల్లి సత్యనారాయణ సంస్మరణ సభ స్థానిక సాహిత్య అకాడమీ సభ్యులు డాక్టరు త్రిపురనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ సత్యనారాయణ, గత 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో, పీడిత ప్రజలకు, కమ్యూనిస్టుపార్టీకి, నిస్వార్థమైన దీక్షతో ఎలా సేవ చేసింది పలువురు వివరించారు.

శ్రీ వై. వి. రామకోటయ్య మాట్లాడుతూ, సత్యనారాయణ ప్రభావం తనపై ఎలా పడింది వివరించారు.

అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "శ్రీ సత్యనారాయణ, హేతువాది, నాస్తికవాది, ప్రముఖ చిత్రకారుడు, భావి విప్లవ ప్రచారకుడు సమాజానికి ఎంతో సేవ చేసిన ప్రముఖవ్యక్తి" అన్నారు.

ఇందో సోవియట్ మిత్రమండలి కార్యదర్శి శ్రీ వి. వి. రావుగారు మాట్లాడుతూ "శ్రీ సత్యనారాయణ. నమ్మిన ఆశయానికి అచ్చితంగా కట్టుబడి, దానికోసం సర్వస్వాన్ని త్యాగంచేసి, పీడిత ప్రజల అభివృద్ధికోసం తహతహలాడిన మహావ్యక్తి అన్నారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కార్యదర్శి శ్రీ పుట్టగుంట సుబ్బారావు మాట్లాడుతూ సత్యనారాయణ ఒక ఉన్నతమైన పార్టీ సభ్యుడుగా తృప్తిగా చనిపోయారు అన్నారు.

తదనంతరం శ్రీ యుతులు అట్లూరి సీతారామయ్య (తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి), గండి రామారావు (మాజీ శాసన సభ్యుడు), గోపరాజు సాంబశివరావు. వై. సూర్యనారాయణ మాట్లాడిన అనంతరం శ్రీ కొడాలి ఉమామహేశ్వరరావు, శ్రీ సత్యనారాయణపై జోహార్ గీతం పాడారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ లాఫారమ్ ఉద్యోగుల సంఘం జనల్‌బాడీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 12

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయ లాంఫారమ్ ప్రాంచిక్రిడ్యోగుల యూనియన్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 7 వ తేదీన జరిగింది.

ఇటీవల ఆందోళన సందర్భంగా సజీవ దహనానికి గురైన శ్రీరంగంపాడ్యులు కుటుంబానికి యీ సమావేశం సానుభూతి సందించింది.

రాజమండ్రి పట్టణ ఎన్.జి.ఓ సంఘ వార్షిక సమావేశం

రాజమండ్రి, ఫిబ్రవరి 11

రాజమండ్రి పట్టణ ఎన్. జి. వో.ల అసోసియేషన్ వార్షిక సమావేశం ఈ నెల 8 వ తేదీన ఎన్. జి. వో. హోమ్‌లో జరిగింది. ప్రతినిధుల సమావేశానంతరం, సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో. అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ టి. వి. రామకృష్ణారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

శ్రీ టి. వి. రామకృష్ణారావు తమ అధ్యక్షోపన్యాసంలో తెలంగాణాలో నేడు చెలరేగినదౌర్జన్యకాండ, ఉద్యోగులపట్ల జరిపిన హింసలు. వాటికి కారణాలను విపులంగా వివరిస్తూ తెలంగాణా నుండి విరాశ్రయులై బెజవాడ వచ్చిన అనేక మంది ఉద్యోగులను. ఇతరులను అనేక సాంఘిక సంస్థలు ఆదరించి సౌకర్యాలు కల్పించాయని చెప్పారు.

తూర్పు గోదావరిజిల్లా కార్యదర్శి శ్రీ సి. వై. ఆర్. అవారి కూడా ప్రసంగించారు.

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా జి. రామలింగేశ్వరరావు అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీ కె. శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ ఆర్. జాన్. కె. వి. యస్ మూర్తి. ఎ. నారాయణమూర్తిలు. కార్యదర్శిగా శ్రీ టి. నరసింహారావు. సహాయ కార్యదర్శులుగా శ్రీ జె సత్యనారాయణ. శ్రీ పి.సి. వెంకటేశ్వర్లు. శ్రీ జి. సత్యనారాయణ. కోశాధికారిగా శ్రీ జె. రాజేశ్వరరావు ఎన్నుకొనబడ్డారు.

అనంతరం శ్రీ శివరావు (ఎన్ జి ఓ.) కుమారి కుమారి ఎం. సత్యవతి కూచిపూడి భరతనాట్యం చేసింది. మరొక ఉద్యోగి గాత్ర కచేరి చేశారు.

శ్రీ టి. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

పట్టూరు చెరువులో నీరు తొలగింపుకు యత్నం

కొందరు స్వార్థపరుల అభ్యర్థనమేరకు ప్రభుత్వ యోచన: విరమించుకోవాల్సిందిగా గ్రామ ప్రజల విజ్ఞప్తి

పుట్టూరు, ఫిబ్రవరి 13

అనంతపురంజిల్లా, పుట్టూరు ఫిర్కాలో చుట్టుప్రక్కల గ్రామాలప్రజల అభ్యర్థనపై పుట్టూరు చెర్వుకు నీరు లభించింది. కానీ కొందరు స్వార్థపరులు స్వలాభంతో పెట్టిన అర్జీలమేరకు నీరు తొలగించేందుకు 3 లక్షల రూపాయల ఖర్చుతో కాల్వ త్రవ్వించడం అన్యాయమనీ, దానిని వెంటనే విరమించుకోవలసిందిగా పుట్టూరు గ్రామ ప్రజలు క్రింది విధంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అనంతపురంజిల్లా పుట్టూరు చెరువులో నీళ్ళుంటే పుట్టూరు, చింతలపల్లె, నాగిరెడ్డిపల్లె, తక్కిళ్ళపల్లె, నాయుడునిపల్లె, ధాలపురం వగైరా గ్రామాలలో బావులలో నీళ్ళు సమృద్ధిగా వుంటాయని. చెరువు క్రింద వున్న 300 యెకరాల ఆయకట్టు బాగాపండుతుంది (ఈ సంవత్సరం యెకరా 18 30 బస్తాలుఅయినవి) అందువలన యీ చెరువు నీళ్ళువచ్చుటకు కడపకల్లు వంకకు కట్టుకాలవ త్రవ్వ వలెనని, పై గ్రామాల ప్రజలు 30 సం॥ల నుండి ప్రభుత్వమునకు అర్జీలు పెట్టి ఆందోళన జరిగాయి. 1956 లో ప్రభుత్వము కాలవను సర్వేచేసి దీనికి 1 లక్ష రూపాయలు అవసరము, కొదికాలంలో తుంగభద్ర యెగువ కాల్వ నీళ్ళు వస్తుందని అప్పుడు ఈ చెరువుకు నీళ్ళు వస్తాయని, అపనిని అప్పుడు విరమించుకున్నారు. తదనంతరం తుంగభద్ర యెగువకాల్వ 1967 సంవత్సరంకు రానేవచ్చింది. ఈ చెరువుండి దిగువకు పోతూనే వున్నాయి. ఈసారి చెరువు క్రింద సమృద్ధిగా నండింది. కానిసరస్వత్వం యేమంటే ఒకరిద్దరి పలుకుబడి గలవారు. స్వార్థపరులు చెరువులో నీళ్ళులేకపోతే తమకు కొంత నష్టమగును వలన ఎన్నడూ లేనిదాయె ఈనాడు హరిజనులమీద వున్నట్టు చెరువులో నీళ్ళుండి యిప్పుడున్న మువ పారుతుంటే హరిజనులయిండ్లు నష్టపడుతాయని అర్జీలు పెట్టినారు. పోనీ హరిజనులు నీళ్ళుండకుండా యిష్టపులేదా అంటే మొత్తం హరిజనులందరు మాకు నీళ్ళు అవసరము మాకు యేలాటి నష్టము లేకుండాను. దానిపై ప్రభుత్వం యేమాత్రం ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా చెరువులో నీళ్ళులేకుండా చేసి అవసరమైగా 3 లక్షల రూపాయల ఖర్చుతో 2 మైళ్ళ పొడవున కాలువ త్రవ్వదలచినారు. పెందర్లు సిలిచినారు. కంట్రాక్టర్లు పని తీసుకున్నారు.

ఈ లోగా పని ప్రారంభించుతారు.

ఈ విషయమై ముందే ఈ గ్రామప్రజలు తెలుసుకొని, ఇది చాలా అన్యాయమని దీనిని తక్షణమే ఆపుదల చేయించాలని ఆగస్టు 27 వ తేదీన జిల్లా కలెక్టరువచ్చిన సందర్భంగా అర్జీలు యిచ్చారు. వారేమీ సమాధానం చెప్పలేదు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరితోను. ఆసిస్టెంటు ఇంజనీరుతోను చెప్పినా విరమించలేదు. చివరకు డిసెంబరు 11వ తేదీనఈగ్రామం రైతులు సందాయితి సర్పంచ్‌స్థానిక ఎం.ఎల్ ఎ. లు జిల్లా సుబ్బరాయుడు, శ్రీ కుందా రామయ్యలతో సహా వీటికి సంబంధించిన మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డికి 1000 మంది రైతులు, హరిజనుల సంతకములుగల మెమొరాండమును యిచ్చి చెరువుమొక్క వాస్తవ పరిస్థితిని వివరించి, ఆపనిని వెంటనే విరమించి యిదేప్రకారం పుండేటటు పుత్తున్న చేయమని రాయనారం పోయినారు. అయినవెంటనే ఎన్. ఇ బోర్డు మాట్లాడుతానని. జనవరి మొదటివారంలో వచ్చి ఖుద్దున చూస్తానని అయన చెప్పినారు. ఇంతవరకు ఆయన వచ్చినదిలేదు. చెరువులోనుగే భూములకు 1 లక్ష రూపాయలు నష్ట పరిహారమిస్తే పోయేదానికి ప్రభుత్వానికి డబ్బులేకపోవుతూ అనవసరముగా యింకుడ 3 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి 95 శాతం జనానికి యిబ్బంది గల్గినవలసిన అవసరము యేమున్నదో అర్థంకాదు. జనమంతా వద్దంటున్నా కాలువ ప్రారంభిస్తున్నారంటే దీనిఅర్థం యేమిటి? కొబట్టి ఇదేదో ఒకరిద్దరి పలుకుబడిగల వ్యక్తులకోసం ప్రభుత్వం ఈ ప్రవర్తనా రేక నర్తనను పూనుకున్నట్టుగానూ కొబట్టి యిందులోను తంత్రమున్నదనుటకు అనుమానం లేదు కనుకవెంటనేప్రభుత్వ ఉన్నతాధికారులు వచ్చి ప్రజాభిప్రాయం తీసుకుంటే ఇది నిజమని బందారం బయటపడుతుంది. కనుక వెంటనే ప్రభుత్వం ఈపని విరమించుకోకపోతే ప్రజలు కాలువ త్రవ్వకుండా ప్రత్యక్ష ప్రతిఘటనచేసి దానిని సాధించుకోడానికి సంసిద్ధులైనారు. అందువలన వెంటనే 15 రోజులలోగా కాలువ పనిని నిలుపుదల చేయునట్టు వుత్తర్వు చేయవలయునని పుట్టూరు గ్రామ ప్రజలు కోరుచున్నారు.

పశు ఆహారంగా ప్రత్తిగింజల నిరోధానికి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 11

ప్రత్తిగింజలను పశు ఆహారంగా వుపయోగించుటను నిరోధించుటకు లింటర్స్ ఎగుమతిపై పన్ను రద్దుచేయాలనీ. ప్రత్తి గింజల పరిశ్రమల నుండి వసూలు చేసే అమ్మకం కొనుగోలు. పన్ను తిరిగి చెల్లించాలని సాంకేతిక కమిటీ సలహా యిచ్చింది.

ఈ కమిటీని కేంద్ర నూనెగింజల కమిటీ ఏర్పాటుచేసింది.

రేపు యిక్కడ సమావేశం కానున్న భారత నూనెగింజల అభివృద్ధి సమితి యీ కమిటీ సిఫారసులను పరిశీలిస్తుంది.

విత్తనాలకు పోగా ప్రస్తుతం 18.3 లక్షల టన్నుల ప్రత్తిగింజలు మిగులుగా వుంటున్నాయి, 1973-74 నాటికి యివి 20 లక్షల టన్నులు లభిస్తాయి. వీనిలో 40 శాతం ప్రత్తిగింజల పరిశ్రమలకు లభిస్తున్నాయి. ఈ ప్రత్తిగింజల పరిశ్రమనుండి 4.35 లక్షల టన్నుల ప్రత్తిగింజల పిట్టు లభిస్తున్నది. ఇందులో నుండి 1.36 లక్షల టన్నులు ఎగుమతి చేస్తున్నారు.

ప్రత్తిగింజలకన్నా ప్రత్తిగింజలపిట్టు పశు ఆహారంగా ఆర్థికంగా లాభదాయకంగా వుంటుందని ఈ కమిటీ తెలిపింది.

ప్రత్తిగింజల పిట్టు ఎగుమతి విధానవదృష్ట్యా. పిట్టునే పశు ఆహారంగా ఉపయోగించాలని అందుకు గ్రామసీమల్లో ప్రచారం గావించాలనీ. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్తిగింజల పిట్టును తయారుచేసే పరిశ్రమలు నెలకొల్పాలని ప్రత్తిగింజల క్రషర్స్ అసోసియేషన్‌కు ఈ కమిటీ సలహా యిచ్చింది.

కరువు పనులు ప్రారంభించాలి

నర్సీపట్నం ఆర్. డి. ఓ. కి గిరిజనుల విజ్ఞప్తి

నర్సీపట్నం, ఫిబ్రవరి 13

విశాఖ జిల్లా నర్సీపట్నం ఆర్. డి. ఓ. ఈ నెల 3వ తేదీన కొయ్యూరు వెళ్తున్న సందర్భంగా ఆయనను వందలాది గిరిజనులు కల్సుకొని కరువు పనులు ప్రారంభించి తమను ఆదుకోవాల్సిందిగానూ, మంచినీటిని అందించాల్సిందిగాను విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యల పరిష్కారానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ యిచ్చారు.

ఇదే విధంగా రైతుసంఘం తరపున లోటలూరు, మాల్లమాకారం వారు కోరాం సంఘ కార్యకర్తలు శ్రీ కొర్రెడ మల్లయ్య. శ్రీ మేకా సూరిబాబు నాయకత్వం వహించారు.

యస్. టి. సి. ద్వారా గంధకం, పొటాష్ దిగుమతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

గంధకం, పొటాష్‌ల దిగుమతిని పూర్తిగా ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ త్వరలోనే చేపట్టనున్నది.

ఈ విషయాన్ని నేడు యిక్కడ ఈ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ పి. యల్. టాండన్ పత్రికలవారికి తెలిపారు.

ప్రస్తుతం వీని దిగుమతి యితర సంస్థల ద్వారా కూడా జరుగుతున్నది.

రు 500 కోట్ల విలువగల పారిశ్రామిక ముడి వస్తువులను సాధిక దిగుమతి చేసే పథకాన్ని కార్పొరేషన్ అధికారి ఒకరు పరిశీలిస్తున్నారని శ్రీ టాండన్ అన్నారు.

అన్ని దిగుమతులను చేపట్టే స్థోమత కార్పొరేషన్‌కు ఉన్నదా? అనే ప్రశ్నకు కార్పొరేషన్ స్వరూపాన్ని మార్చే ఆలోచన పరిశీలనలో ఉన్నదని శ్రీ టాండన్ అన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గతసంవ

విశాలాంధ్ర

1969, ఫిబ్రవరి 14 శుక్రవారం

ఎందుకీ కేంద్ర యంత్రాంగం

కేంద్ర న్యాయశాఖా మంత్రి గోవిందమీనన్ కేరళ వాసి. స్వరాష్ట్రంలో కాంగ్రెసుకు పుట్టగతులు లేకుండా పోయినందుకు శ్రీ మీనన్‌కు ఐక్య సంఘటనపై కడుపుమంట అంతా ఇంతా కాదు.

అమెరికా పర్యటనలో ఔచిత్యాన్ని సైతం త్రోసిపుచ్చి, కేరళ ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని విమర్శించింది ఈ ప్రబుద్ధుడే.

ఇప్పుడు శ్రీ మీనన్ మరొక పల్లవి చేపట్టాడు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరిగేటట్లు చూడటానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్నదని హైద్రాబాద్ సభలో పేర్కొన్నారు.

ఇందు కేమి అవసరం వచ్చిందని? బొంబాయిలో శివసేన ఆగడాలు అణచడానికా? ఆంధ్రలో జరిగిన అల్లర్లదృష్ట్యానా? ఈ ప్రస్తావనను మీనన్ చేస్తే అదొక రకం.

కేంద్ర ప్రభుత్వోద్యోగులపై కేంద్రం ఆర్డినెన్సును కేరళ అమలు జరపలేదనే పాత పాటనే మీనన్ ఆలాపిస్తున్నాడు. ఆంధ్రలో అల్లరుల విషయమై పత్రికా విలేకరులు ప్రస్తావించినా మీనన్ దాటవేశాడు.

కేంద్రం తలపెట్టిన ఈ నూతన యంత్రాంగం నిజంగా శాంతి భద్రతల కొరకు కాదు. కాంగ్రెసేతర ప్రభుత్వాల అధికారాలను కుంచింపచేసి, ప్రతిరాష్ట్రంలోనూ, కేంద్రం అజమాయిషీ క్రిందఉండే ఉపరాష్ట్రాన్నొకదానిని సృష్టించటానికేనని విదితం.

పారిశ్రామిక భద్రతా చట్టం పేరుతో, కేంద్రం ఇదివరకే ఇట్టి నిరంకుశాధికారాలను దఖలు పరచుకున్నది. అంతటితో అగక ఇపుడొక ప్రత్యేక యంత్రాంగాన్నే సృష్టించ జూస్తున్నది.

ఈ పన్నాగం, ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థకు, రాష్ట్రాల పరిపాలనాధికారాలకు భంగకరం.

ప్రజాతంత్ర ఉద్యమాలను అణచి, నియంతృత్వ ధోరణులు పెచ్చరిల్లేందుకు తోడ్పడే చర్య.

కాంగ్రెసు మంత్రివర్గాలు అధికారంలోఉన్న రాష్ట్రాలలో శాంతి భద్రతలు ధ్వంసమై ప్రజలకు అరక్షిత స్థితి ఏర్పడినా కేంద్రం పట్టించుకోవడంలేదు. కాంగ్రెసు ముఠా కక్షల ఫలితంగా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చిపోయి, ఆంధ్రలో విచ్ఛిన్నశక్తులు స్వైరవిహారం చేసినా, కేంద్రానికి కాబట్టలేదు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులపట్ల మానవతా దృష్టితో కేరళ ప్రభుత్వం వ్యవహరించినందుకు కేంద్ర ప్రభుత్వానికి, అందునా గోవిందమీనన్‌లాంటి అబద్ధుడికి గుర్రుగా ఉన్నట్లు తెల్సుకున్నాము.

భారతదేశ సమైక్యత దృఢతరం కావాలంటే, రాష్ట్రాలకు మరిన్ని అధికారా లుండాలి, ఆర్థిక వనరులు పెరగాలి. శాంతి భద్రతల స్థాపన అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలు కోరినప్పుడు కేంద్రం సహాయం చేయవచ్చు. అంతేగాని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలకు భంగం కలిగించే విధంగా పోటీ యంత్రాంగం ఏర్పరచటం హానికరం. ఈ యత్నాన్ని ప్రజాతంత్ర శక్తులు సాగనివ్వరాదు.

తెలంగాణా హామీల ఉల్లంఘన

ప్రత్యేక తెలంగాణా వాదం, రెండూ హానికరమే

ఆంధ్రప్రదేశ్ యేర్పడ్డనాటినుంచీ పాలించిన కాంగ్రెసు మంత్రివర్గాలు తెలంగాణా ప్రజలకు అన్యాయం చేస్తూ రావడంతో అసంతృప్తి విపరీతంగా పెరిగిపోయింది.

1956లో కుదిరిన పెద్దమనిషుల ఒప్పందం ప్రకారం తెలంగాణా ప్రాంతంనుంచి వచ్చే ప్రభుత్వాదాయం తెలంగాణాలో ఖర్చు పెట్టాలి. తెలంగాణా ప్రాంతంలో రు 300/- లు లోపు జీతముండే ప్రభుత్వోద్యోగాల కన్నింటికీ తెలంగాణావాసులనే (ముల్కీ) నియమించాలి.

ఇదిగాక తెలంగాణా అభివృద్ధి నిధిని తెలంగాణా రీజినల్ కమిటీ (శాసనసభలోని తెలంగాణా సభ్యులందరితోకూడి యేర్పాటైనది) సలహా ప్రకారం ఖర్చు చేయాలి.

తెలంగాణా ప్రాంతపు ఆదాయాన్ని తెలంగాణా ప్రాంత అభివృద్ధికే ఖర్చుపెట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. ఖర్చుపడక యిలా మిగిలినవి పోయిన తెలంగాణా నిధులు రు. 45.62 కోట్లవరకూ ఉంటాయి. ఆంధ్రప్రాంతంయొక్క ఆదాయ వ్యయాల్లో రు. 30 కోట్ల వరకు లోటు ఉంటున్నది. అదికాక ప్రభుత్వం యొక్క పెట్టుబడి ఖాతాలో తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలమధ్య 1:2 నిష్పత్తి ఉండాలి. ఇదికూడా లెక్కకడితే తెలంగాణా నిధులకు మరొక రు. 3 కోట్ల రూపాయల మొత్తం చేరుతుంది.

నైజాం నవాబుల భూస్వామ్య విధాన పరిపాలన దీర్ఘకాలంగా సాగిన కారణంగా తెలంగాణా ప్రాంతమంతా చాలా వెనుకబడి ఉంది. కాని విశాలాంధ్ర యేర్పడ్డ యీ పన్నెండేండ్లకు పైగా, నిధుల కొరత వేధిస్తున్న తెలంగాణాకు అత్యంత ఉపయోగకరంగా ఉండగల పోడంపాడు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరగలేదు. తెలంగాణా నీటిపారుదల వ్యవసాయానికి బావులు ప్రధానమైన ఆధారం; గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్తు సరఫరాచేయడం వ్యవసాయానికి యెంతో ఉపయోగంగా ఉంటుంది. కాని యిదికూడా డబ్బు లేదనే సాకుతో సరిగా చేపట్టడం జరుగలేదు.

ఉద్యోగాలు

ఇక ఉద్యోగ నియామకాల విషయంలో తెలంగాణా ప్రాంతంలో సుమారు 5000 ఉద్యోగాల్లో తెలంగాణేతరులు నియమింపబడ్డారు. 19 జనవరి 1960 వ తేదీన అఖిలపక్ష ఒప్పందం ప్రకారం తెలంగాణాలో ఖర్చుపెట్టక మిగిలిపోయిన అదనపు తెలంగాణా నిధులను రాగల ఐదేండ్లలో తెలంగాణాలో ఖర్చుపెట్టాలి; తెలంగాణా ముల్కీలుకాని ఉద్యోగుల నందరినీ ఫిబ్రవరి నెలాఖరులోగా వారి సర్వీసు బ్రేకు లేకుండా ఆంధ్ర ప్రాంతాలకు బదిలీచేయాలి.

విద్యార్థుల ఆందోళన మూలంగావచ్చిన ఈ అఖిలపక్ష ఒప్పందం తెలంగాణా ప్రాంత ప్రజలకు జరిగిన అన్యాయాన్ని పరిహరిస్తుంది.

కాని విద్యార్థి ఉద్యమం ఆందోళనను అవకాశంగా తీసుకుని స్వార్థపరులు "ఆంధ్రులారా వెనక్కిపొండి" "ప్రత్యేక తెలంగాణా వర్ధిల్లాలి" అనే నినాదాలు లేవదీశారు. ఈ నినాదాలు యెవరికి ఉపయోగపడతాయి?

ప్రత్యేక తెలంగాణావాదులు పైన పేర్కొన్న పెద్దమనిషి ఒప్పందంతో తృప్తిపడటంలేదు. అనటం ఇబ్బందంతా ఆంధ్రప్రదేశ్ ఏర్పడటంవల్లే వచ్చిందని వాదిస్తున్నారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్ విచ్ఛిన్నం కానంతవరకూ తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతూనే ఉంటుంది అని గోలచేస్తున్నారు. కాని వాస్తవ మేమిటి?

ఆంధ్రప్రదేశ్ యేర్పడి హైదరాబాదు ముఖ్యపట్టణమైన తరువాత నగర జనాభా 10 లక్షలనుంచి 16 లక్షలకు పెరిగింది. పట్టణం కొత్త ప్రాంతాలకు విస్తరించింది. అనేక కొత్త కాలనీలు నిర్మింపబడ్డాయి. కొత్త వ్యాపార కేంద్రాలూ, మార్కెట్టులూ, హోటళ్ళు అభివృద్ధియైనాయి. నగరంలో కేవలం వ్యాపారపు పన్ను రూపేణా సంవత్సరానికి రు. 6 కోట్ల రూపాయలు అదాయం వస్తున్నది.

నికింద రాబాదు దక్షిణ మధ్య రైల్వే కేంద్రమైంది. భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, హిందుస్తాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీ మొదలైన కేంద్ర ప్రభుత్వరంగ పరిశ్రమలు స్థాపింపబడినవి. ఇదిగాక నగరంలోపల వెలపల అనేకమైన లఘు, మధ్యరకం పరిశ్రమలు ప్రైవేటురంగంలో స్థాపింపబడినవి. ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరగకముందు అల్విన్ కంపెనీ, ఆస్బెస్టాస్ కంపెనీ లాంటివికూడా దివాలా స్థితిలో ఉండేవని అందరికీ తెలుసును.

విశాలాంధ్ర పిమ్మటనే హైద్రాబాద్ అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ యేర్పడకముందు హైదరాబాదు నగరంలో 40 వేల మంది బేల్దారు పనివాళ్ళు పనిలేక ఉంటే వారానికి నాల్గురోజులు ఉండి తిండికి బాధ

శ్రీ కె. ఎల్. మహేంద్ర

పడేవాళ్ళు. ఇప్పుడు నగరంలో ఉన్న 70 వేల మంది బేల్దారీలకు చేతినిండా పని ఉంటమే కాకుండా బేల్దారీల జీతం విపరీతంగా గిరాకీ పెరిగింది. పనివాళ్ళు దొరకడములేదు.

ఇక నగరంచుట్టూ ప్రాంతమంతా యీవరకు వ్యవసాయమూ, పంటాలేక ఎడారిగా ఉండేది. ఇప్పుడో ఆ ప్రాంతమంతా విస్తారంగా ద్రాక్షతోటలు పెరిగిపోయినవి. ద్రాక్ష సీజన్‌లో 40 వేల మందికి చేతినిండా పని దొరుకుతున్నది. ప్రతి సంవత్సరమూ దాదాపు కోటి రూపాయల ఖరీదు గల ద్రాక్షపండ్లు యెగుమతి అవుతున్నవి.

నగరమూ, నగర పరిహద్దులు అభివృద్ధికావడమే కాక నగరంచుట్టూ 50 మైళ్ళ పరిధిలోఉన్న గ్రామాలకు కూడా నగర నిత్యజీవితంతో సంబంధ మేర్పడ్డది. ప్రతిరోజూ పాలూ, కూరగాయలూ, కోళ్ళు, కోడిగుడ్లు, పంటచేరకు తెంపులేకుండా నగర మార్కెట్టుకు తోలుకొస్తున్నారు. నగర జనాభా పెరగడంతో వారి వ్యాపారమూ పెరిగింది; ఆదాయమూ పెరిగింది.

ఇక స్కూళ్లు, కాలేజీలూ నగరంలోనూ తెలంగాణా జిల్లాల్లోనూ బదురెట్లు పెరిగినవి.

ఇలా ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తరవాత తెలంగాణా ప్రాంతం యొక్క ఆర్థికజీవనం పెరిగింది.

పూర్వం హైదరాబాదు 16 జిల్లాలకు ముఖ్యపట్నం. ఇప్పుడది 21 జిల్లాలకు ముఖ్యపట్నం.

హైదరాబాదు హోటల్ యజమానులు ప్రత్యేక తెలంగాణా యేర్పరచిన పక్షంలో తాము తెచ్చిన రుణాలను తిప్పుకోలేమని ప్రభుత్వానికి విజ్ఞాపనపత్రం పంపారు. అంటే వాళ్ళ వ్యాపారం పడిపోతుందన్న మాటేగదా?

కేంద్రరంగ పరిశ్రమల కేటాయింపులో కూడా పెద్ద పరిశ్రమలున్న పెద్ద రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడిచేసి కేంద్రంనుంచి పరిశ్రమలను తెచ్చుకోగలుగుతున్నారు. మనంబారీవిద్యుత్పరికరాలఫ్యాక్టరీలో భాగమైన బాయిలర్ నిర్మాణ విభాగాన్ని తెచ్చుకోలేక పోయినాము. తమిళనాడుకి తరలింపడం జరిగింది. ఇప్పటికింకా కొత్తగూడెం కోల్ కార్బనైజేషన్ ఫ్యాక్టరీగానీ, కోల్‌గాస్ మిశ్రమమైన యెరువుల తయారీ ఫ్యాక్టరీగానీ మంజూరు చేయబడలేదు.

ఆంధ్రప్రదేశ్ విడిపోయి రెండు రాష్ట్రాలైతే కేంద్రం ఈ రెంటినీకూడా ఇవ్వదు.

వేర్పాటు ధోరణులు హానికరం

ఇక రెండవ నినాదం "ఆంధ్రులారా వెనక్కు పొండి"అనే గోం దీని అర్థం యేమిటి? బొంబాయిలో శివసేన ఆందోళన లాంటిదికాదా యిది. కొంతమంది ప్రత్యేక తెలంగాణా వాదులు, మైనారిటీ బృందానికి చెందిన వాళ్ళను తెలంగాణా వాసులుగా గుర్తించడం లేదు. తెలంగాణాలో పుట్టిపెరిగి, తెలుగు మాట్లాడే వాళ్ళే తెలంగాణా వాసులుగా భావిస్తున్నారు. యిది దారుణం. ఒక తెలంగాణా కాంగ్రెసు నాయకుడు జనవరి 29 పెద్దమనిషి ఒప్పందాన్ని అమలు పరచవలసిన రెవిన్యూబోర్డులోని రెవిన్యూ మెంబరు నిరంజనరావు కర్నాటకుడనీ తెలంగాణా హక్కులను అమలు పరుస్తారని నమ్మకంలేదనీ అన్నాడు.

మనం ఒక్కటి మరచిపోలేము. బొంబాయిలోనూ, షోలాపూరులోను మూడులక్షలమంది పైగా తెలుగు కార్మికులున్నారు. ఖరగ్‌పూరు, జంషెడ్‌పూరు, భిలాయిల్లోనూ, అస్సాం తేయాకు తోటల్లోనూ తెలుగువాళ్ళు. వేలమంది ఉత్పత్తి కార్యకలాపాల్లో పనిచేస్తున్నారు. వీరందరికీ ప్రత్యేక తెలంగాణావాదులు వినాదం వర్తింపచేస్తే అందరూ ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన వారు. అలా తిరిగివచ్చే వాళ్ళల్లో చాలమంది తెలంగాణా ప్రాంతంవాళ్ళని మరచిపోకూడదు.

కేవలం ప్రాంతీయ దృక్పథమే అనుసరించాల్సి వస్తే విజయవాడ మొదలయిన ఆంధ్ర ప్రాంత పట్టణాల్లో వేలకొంది రిక్షా డ్రైవర్లు ఇతర పనివాళ్ళు వలసపోయి వున్నారు.

"ఆంధ్రులారా వెనక్కు పొండి" అనే నినాదం అభివృద్ధివిరోధకుల నినాదం, కేవలం ప్రాంతీయ దురభిమానాన్ని తీవ్రమైన ఉద్రేకాలను రెచ్చగొట్టడానికి లేవగొట్టిన వివాదం.

దేశంలో నిరుద్యోగం పెరుగుతూన్నది. ఇది ఒక ప్రత్యేక ప్రాంతానికి పరిమితమైలేదు. ఆర్థిక రంగంలో యేర్పడ్డ నిస్తబ్దతవల్ల, కాంగ్రెసు ప్రభుత్వంయొక్క దివాళాకోరు విధానాలవల్లా యీ నిరుద్యోగం పెరిగిపోతున్నది.

ఈ పెరిగిపోతూన్న నిరుద్యోగంవల్ల అసంతృప్తి పెరిగిపోతున్నది. శ్రామిక ప్రజల్లోని యీ అసంతృప్తిని ప్రాంతీయతత్వాలుగానూ, మత విద్వేషంగానూ మార్చి వారిలో ఐక్యత యేర్పడకుండా విచ్ఛిన్నం చేసి తమ వర్చం గడుపుకోవాలని చూస్తున్నారు స్వార్థపరపక్షాలవారూ, అభివృద్ధి నిరోధకులూ, పదవీ వ్యామోహపరులూనూ,

అందువల్ల శ్రామిక ప్రజలు ఈ ప్రమాదాన్ని గుర్తించాలి. వెంటనే ఆర్థిక వ్యవస్థలో సమూలమైన మార్పులకొరకు పోరాటం ప్రారంభించాలి. ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రాదేశిక స్థిరత్వం కోసం కృషిచేయాలి. అలా అయితేనే అఖిలపక్ష ఒప్పందం సంపూర్ణంగా అమలు జరుగుతుంది.

అఖిలపక్ష ఒప్పందాన్ని వ్యతిరేకించడం ప్రత్యేక తెలంగాణా కోరడంవలెనే చాలా ప్రమాదకరం.

విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపుదలకు ఉద్యమం

మార్చి 1 నుండి 15 వరకు

విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంచుటకుగాను ఫిబ్రవరి 15 నుండి వారంరోజుల కార్యక్రమాన్ని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది. కాని మన రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన దురదృష్టకర పరిస్థితులవల్ల, పార్టీకార్యకర్తలు వేరొక సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది. అందుచేత, పత్రిక పెంపుదల ఉద్యమాన్ని మార్చి 1 నుండి 15 వరకు నిర్వహించాలని నిర్ణయించబడింది. వారి వారి జిల్లాల సర్క్యులేషన్ వివరాలు, ఏజంట్ల జాబితాలు నేడే పంపుతున్నాం.

జిల్లాపార్టీ కార్యవర్గాలు, తాలూకా పార్టీల సమితులు, గ్రామ కమిటీలు యిప్పటినుండియే తమ కోటాలను నిర్ణయించుకుని వాటిని జయప్రదం చేయుటకు కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

1967 సంవత్సరంలో 4 వేల కాపీలు పెంచాలని నిర్ణయం తీసుకొని, కృషిచేయగా దాదాపు 6 వేల కాపీలవరకూ పెంచగలిగాం. అదే ఆదర్శంగా, అన్ని స్థాయిల కమిటీలు, కార్యకర్తలు యీ ఉద్యమాన్ని జయప్రదం చేయగోరుచున్నాం.

ఫిబ్రవరి 15 నుండి మార్చి 15 వరకు చందా పైకాన్ని మొత్తంగా చెల్లించువారికి యీ దిగువ సౌలభ్యాలు లభించుతాయి:

ఏజన్సీద్వారా – సంవత్సరం చందా రు. 40–00
అర్ధసంవత్సరం చందా రు. 20–00
మూడుమాసాలు చందా రు. 11–00

పోస్టుద్వారా – సంవత్సరం చందా రు. 55–00
అర్ధసంవత్సరం చందా రు. 28–00
మూడుమాసాలు చందా రు. 14–00

ఏజన్సీద్వారా పంపకం చేయువోట్ల 10 సంవత్సర చందాలు వసూలుచేసి పంపినవారు ఒక సంవత్సరం పత్రిక ఉచితంగా పొందగలరు. లేదా నూటికి 5వంతుల కమీషన్ పొందవచ్చు.

పోస్టుద్వారా చందాలు చేర్పించి, డబ్బు పంపువారికి నూటికి 8½ వంతులు కమీషన్ పొందగలరు.

ప్రదేశ్ మొత్తంమీద హెచ్చు కాపీలు, హెచ్చు చందాలు కట్టించిన తాలూకా స్థాయి కమిటీలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు యివ్వబడును.

భారత్‌కుసోవియట్ గణనీయ సాయం

గుంటూరు ఇన్కమ్ సభలో ఎలుపురి ఉద్ఘాటన

గుంటూరు, ఫిబ్రవరి 13

స్వతంత్ర భారత ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు సోవియట్ దేశం చేసిన సాయం అపూర్వమైనదనీ, భారీ పరిశ్రమల నెలకొల్పి పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిందనీ, యీ నెల 9 వ తేదీ సాయంత్రం గుంటూరు ఇన్కమ్ కార్యాలయంలో భారత-సోవియట్ ఆర్థిక ఒప్పందపు 14 వ వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు.

సాంకేతిక నిపుణుల పంపిణీ, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుటకుకూడా తోడ్పడుతున్నదని వారు వివరించారు.

ఈ నెల 9 వ తేదీ సాయంత్రం ఇన్కమ్ పట్టణ కార్యాలయంలో భారత్ - సోవియట్ ఆర్థిక ఒప్పందపు 14 వ వార్షికోత్సవ సందర్భమున అభినందన సభ అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగింది. ఇన్కమ్ పట్టణ శాఖ అధ్యక్షుడు శ్రీ గోళ్ళ మూడి నారాయణరావు అధ్యక్షత వహించారు.

మద్రాసులోని సోవియట్ కాన్సులేట్ డిప్యూటీ శ్రీ వానిలోవ్ ప్రసంగిస్తూ, పబ్లిక్ రంగాన్ని బలపరచి, భారత ఆర్థిక వ్యవస్థను సుస్థిర మొనర్చుటకై సోవియట్ 90 శాతం భారీ యంత్రాలను దిగుమతిచేసి అదుకున్నదని వివరించారు.

ఈ ఉభయ దేశాల అభివృద్ధికై స్నేహ సహకారాలు మరింతగా భవిష్యత్తులో బలపడాలని ఆకాంక్షించారు.

ఇన్కమ్ జాతీయ సమితి కార్యదర్శి శ్రీ కొద్రగడ్డ గంగయ్య మాట్లాడుతూ సోవియట్ దేశం మనశక్తిని పెంపొందించి మనకాళ్ళపై మనం నిలబడుటకు విజ్ఞానమైన మిత్రునిలా సాయం చేస్తున్నదని ప్రస్తుతించారు.

ఏ. సి. కళాశాల అధ్యాపకులూ శ్రీ ఆర్. శామ్‌రాయ్ తెన్సన్ మాట్లాడుతూ భారత దేశాన్ని అన్ని రీతులా ఆదుకొని మన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సుస్థిర మొనర్చుకొనుటకు సోవియట్ దేశం అగ్రభాగాన నిలచిందన్నారు.

యూనియన్ బాంక్ ఎంప్లాయీస్ యూనియన్ జాతీయ అధ్యక్షులు శ్రీ వై. ఎస్. హేస్టీ మాట్లాడుతూ అధునాతన వ్యవసాయీకరణకు సోవియట్ అందిస్తున్న సాయాన్ని వివరించారు.

ఈ సందర్భమున ఇన్కమ్ కార్యాలయాన్ని భారత - సోవియట్ పతాకాలతో అలంకరించారు.

ప్రవాస కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు ప్రవాస ఉపన్యాసమందు స్వాగతం పలికారు. శ్రీ ఏ. వి. నారాయణరెడ్డి సంస్థ పనితీరును సమర్థించారు.

(ఎ. సి.)

విజయవాడలో ఆర్. టి. ఆర్. సి. వైజ్ఞానిక ప్రదర్శనలు

విజయవాడ, ఫిబ్రవరి 13

స్థానిక ఆర్. టి. సి. వర్క్‌షాపు హాల్లో శ్రీ ఎ. వి. శాస్త్రి (ఎ. సి. ఓ.) అధ్యక్షతన రోడ్డు రవాణా సంస్థల నిబ్బంది ఈనెల 8 న "ఉలి-కట్టె", "సత్తిపెళ్ళి" నాటికలు శ్రీ వి. రాజారావు 'దుర్యోధన', శ్రీ కె. సుబ్బారావు 'కవి తిక్కన' ఏకపాత్రలు ప్రదర్శించారు.

నాటికలు సత్తిపెళ్ళికి శ్రీ జి. రామచంద్రరావు, ఉలిపికట్టెకు శ్రీ కె. ఎల్. రావు దర్శకత్వం వహించారు.

శ్రీ యుతులు సి. వీరయ్య, వి. డబ్ల్. నారాయణ, కె. సత్యనారాయణ, జె. శివశంకర్, జి. శేషగిరిరావు, యం. చక్రధరరావు, వి. సి. బాబు, సయ్యద్ హాజీ, పి. యల్. ఎన్. మూర్తి, కె. వెంకటేశ్వరరావు జి. శ్రీరాములు కుమారి బృందం నటించారు.

సభలు - సమావేశాలు

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం ఈనెల 15 వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

శ్రీయుతులు రాచి నారాయణరెడ్డి, వై. వి. కృష్ణారావు, నందూరి పరబ్రహ్మరావు, ఎన్. సత్యనారాయణరెడ్డి (ఎ. సి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి) ఈ నెల 16 వ తేదీన వరంగల్‌లో వర్తమానం వరంగల్, హనుమకొండలో సమావేశాలు జరుపుతారు. జిల్లా పార్టీ సమితి సభ్యులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

* * *

కడపలో అంధ్ర సంస్థీదుసంస్థ ద్వితీయ వార్షికోత్సవ సమావేశం ఈనెల 17 వ తేదీన సాయంత్రం 5-30 గంటలకు ప్రభుత్వ అందుల ఉన్నతపాఠశాలలో జరుగుతుంది.

మద్రాసు సమీపంలో బస్సు ప్రమాదం

5 గురి మరణం: 50 మంది తీవ్రంగా గాయాలు

మద్రాసు, ఫిబ్రవరి 12

ధారంపూరిజిల్లా ఆరూర్ సమీపంలో వెడుతున్న ఒక యాత్రికులబస్సు నిన్న వంతెనపై నుంచి కిందపడిపోవడంవల్ల 5 గురు మరణించారు. 50 మంది గాయపడ్డారు వీరిలో 7 పరిస్థితి తీవ్రంగావున్నట్టు నేడిక్కడకు వార్తలందాయి.

ఒక వంతెనపై వెడుతున్న బస్సు ప్రమాదవశాత్తు 50 అడుగుల లోతుగల నదిలో పడిపోయింది. నదిలో నీరులేదు.

ఈ బస్సు మధురై జిల్లానుండి తిరువతి వెడుతున్నది.

మరణించినవారిలో ఇద్దరు మహిళలు ఒక పిల్లవాడు వున్నారు. డ్రైవర్‌కి కూడా తీవ్రంగా గాయాలు తగిలాయి.

బొంబాయి సంఘటనలపై కేరళ శాసన సభ్యుల ఆందోళన

మంత్రి శ్రీమతి గౌరి హామీ

తిరువనంతపురం, ఫిబ్రవరి 12

గత నాలుగు రోజులుగా బొంబాయి మహానగర ప్రజలపై శివసేన జరుపుతున్న అమానుష కృత్యాలపట్ల కేరళ రెవిన్యూ మంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి తీవ్ర ఆందోళనను వెలిబుచ్చారు. ఈ విషయమై కేంద్రానికి, మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలో కేరళ ప్రభుత్వం చర్చలు జరపగలదని ఆమె హామీనిచ్చారు.

ఈ విషయమై ప్రజలు, శాసన సభ్యులు ప్రకటించిన ఆందోళనను కేంద్ర మహారాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేసవలసిందిగా ఈ రోజు ఢిల్లీ వెళుతున్న ముఖ్యమంత్రి శ్రీనంబూద్రిపాద్‌ను కోరగలనని శాసనసభలో సభ్యుల సూచనకు తీర్మానానికి సమాధానంగా శ్రీమతి గౌరి తెలియచేశారు.

దొంగ రవాణా కేసులో ముద్దాయికి 6 నెలల కఠిన శిక్ష

కాకినాడ, ఫిబ్రవరి 13

తూర్పు గోదావరిజిల్లా గొల్లప్రోలు గ్రామమునుండి తునిపట్టణమునకు గతనెల 25 వ తేదీన దొంగరవాణా చేస్తున్న 18 బస్తాల బియ్యమును కోటనందూరు లేబొయిన్స్పెక్టర్ శ్రీ కె. నాగేశ్వరరావు స్వాధీన పరచుకొని తుని కో-ఆపరేటివు మార్కెటింగుసొసైటీకి తీసికొనిపోతుండగా రోడ్డు మీద అతనిని అటకాయించి బియ్యమును కైవశము చేసికొన్నందుకు మేడిద రామారావు పై తుని పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు కేసు పెట్టారు.

ముద్దాయి మేడిద రామారావును తుని అడిషనల్ మ్యాజిస్ట్రేటు కోర్టులో 6 నెలలు కఠినశిక్షవిధిస్తూ తీర్పిచ్చారు. (ఏ. వి.)

పేరుశనగ ఎగుమతిపై ఆంక్షతొలగింపుకు నిర్ణయం

హైద్రాబాద్, ఫిబ్రవరి 11

పేరుశనగ ఎగుమతికి స్వేచ్ఛ యివ్వాలని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతాధికార కమిటీ నిర్ణయించింది.

కత్తిరింపులు

మావో ముఠా కొత్త నిబంధనావళి

చైనా కమ్యూనిస్టుపార్టీ పీఠంతో వ్యవహరిస్తున్న మావో ముఠా తయారు చేసిన కొత్త నిబంధనావళి ఇంగ్లీషు తర్జుమా ఇటీవల వెలువడ్డది. 1968 అక్టోబరు 13 నుండి 31 వరకు జరిగిన కేంద్రకమిటీ 12 వ విస్తృత సమావేశంలో ఇది ఆమోదింపబడ్డది.

1956 లో చైనాపార్టీ 8 వ మహాసభ జరిగింది. ఆనాడు ముసాయిదా నిబంధనావళి ఆమోదించిన కేంద్ర కమిటీకి ఈనాటి కేంద్రకమిటీకి పొంతనేలేదు. ఆ నాడు కేంద్రకమిటీలో 174 మంది సభ్యులు లేక ప్రత్యామ్నాయ సభ్యులు ఉండేవారు. వారిలో 130మంది ఇప్పుడు వారిపదవులనుండి తొలగింపబడ్డారు. గత మూడేండ్లుగా సాగిన సాంస్కృతిక విప్లవఫలితం ఇది.

ఈ కొత్త నిబంధనావళిలో అర్థికవ్యవస్థల ప్రస్తావనలేదు. పారిశ్రామికీకరణ పథకాలు లేవు. ప్రజల భౌతిక, మానసిక అవసరాలను తీర్చేయత్నంలేదు. జాతీయ దురహంకారాన్ని వ్యతిరేకించి పోరాడాలనే మాటలేదు.

1956 నిబంధనావళిలో ఈ అంశాలన్నీ ఉన్నాయి.

ప్రపంచ కమ్యూనిజానికి మావో నాయకుడు అని ఈ నిబంధనావళి పేర్కొంటున్నది చైనా కమ్యూనిస్టుపార్టీకి మావో యావజ్జీవ అధ్యక్షుడుగా ధృవీకరింపబడ్డాడు. ఇక ఆయనను తొలగించే ప్రశ్నలేదు.

మావో వారసుణ్ని కూడా ఈ నిబంధనావళి పేర్కొన్నది. అతనిని ఎన్నుకునే ప్రసక్తిలేదు.

సోవియట్, తదితర సోషలిస్టు దేశాలపై సిద్ధాంత యుద్ధం సాగించాలని. ఆ దేశాలలో మావో ముఠానను స్థాపించాలని నిబంధనావళి పేర్కొంటున్నది.

శాశ్వత విప్లవంఅనే ట్రాట్స్కీయిస్టు వాదిపాదనను నిబంధనావళి ఆమోదించింది.

మావో ఆలోచన విధానం, మార్క్సుఆస్థానాన్ని ఆక్రమించుకొన్నారు.

ఇందుకు సంబంధించిన భాగం ఇలా ఉంది:

సామ్రాజ్యవాదం సర్వనాశనం వైపు పయనిస్తున్న ఈ యుగంలో మావో ఆలోచనావిధానమే 'మార్క్సిజం - లెనినిజం'.

1945 లో చైనా పార్టీ 7 వ మహాసభ జరిగినప్పుడు మావో ఆనుచరులు పై సూత్రీకరణను నిబంధనావళిలో ప్రవేశపెట్టారు. 1956 లో దీనిని తొలగించారు. ఇది 1969 లో దీనిని తిరిగి ప్రవేశపెడుతున్నారు.

మావో తన వారసుణ్ని పేర్కొన్న విధంగా. ఉంది.

కామ్రేడ్ లిన్‌పియావో కామ్రేడ్ మావోకు అత్యంత సన్నిహితుడు అయిన వారసుడు."

"అన్ని వైరుధ్యాలు, శాశ్వత విప్లవం అనే మార్క్సిస్టు ప్రతిపాదన అవారంగానే పరిష్కారం కాగలదు" అనే ట్రాట్స్కీ సూత్రాన్ని ఈ నిబంధనావళి నేర్కొంటున్నది."

సోవియట్, సోషలిస్టు దేశాలతో సిద్ధాంత యుద్ధం అంటే ఏమిటో, మావోముఠాకే ఒక ముఖ్యుడైన యోవెన్‌మేన్ ఇలా అన్నాడు:-

"మావో ఆలోచన విధానం చైనాలో సంపూర్ణ విజయం పొందింది. ఇక ప్రపంచ వ్యాపితంగా కూడా మావో ఆలోచనా విధానానికి విజయాన్ని సాధించవలసింది."

పార్టీ కమిటీలను జరిగే ఎన్నికల విషయమై మూడో విభాగంలో ఇలా ఉంది:

"అన్ని స్థాయిలలోనూ నాయకత్వ కమిటీలు ప్రజాతంత్ర సమాలోచనలు. ఎన్నికల ద్వారా తయారవుతాయి." ఎన్నిక అనే మాటను తొలగించి తయారు చేయటం అని అనటంలోనే, కొత్త నిబంధనావళి అసలు రంగు బైటపడుతున్నది.

(న్యూఏజ్ ఫిబ్రవరి 9 సంచికనుండి)

ఫిబ్రవరి 21 న ఆర్.టి.సి. కార్మికుల నిరసన దినం

హైదరాబాద్ బ్రాంచి కౌన్సిల్ విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 1

ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ ఫిబ్రవరి 21 న సల్లమ్యాడ్జీలు దరించ

లాహోర్‌లో పోలీస్ విద్యార్థి ఘర్షణలు

గవర్నర్ భవనంలోవున్న అయూబ్‌వద్దకు విద్యార్థుల్ని పోనీయకుండా అటకాయింపు

కరాచీ, ఫిబ్రవరి 13

లాహోర్ గవర్నర్ వివాసగృహానికి కార్మికులను, విద్యార్థులను దూరంగా వుంచడానికి వీలుగా నిన్న లాహోర్‌కు పైన్యాలను, పెద్ద యెత్తున పోలీసులను పిలిపించారు. గవర్నరు వివాస గృహంలో పాక్ అధ్యక్షుడు బస చేశారు.

గవర్నరు వివాస గృహానికి యెవర్నీ పోనీయకుండా నిరోధించిన ఫలితంగా పోలీసులపై ప్రదర్శకులు రాళ్ళు రువ్వారు.

ఫలితంగా జరిగిన సంఘర్షణలో పలువురు గాయపడ్డారు.

నిన్న లాహోర్‌లో వివిధ ప్రాంతాలలో జరిగిన సంఘర్షణలలో 40 మంది గాయపడ్డారు.

నగరం అంతటా గస్తీ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నంవరకు నగరంలో పర్యటించి మధ్యాహ్నం ఉత్తర రావల్పిండికి వెళ్ళారు.

విద్యా సంస్థల మూత

లాహోర్‌లో అన్ని విద్యాసంస్థలు మూసి వేశారు.

ప్రభుత్వ హైస్కూలువద్ద జరిగిన సంఘర్షణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసులతోసహా 21 మంది గాయపడ్డారు.

నిరాహారదీక్ష ప్రారంభించిన విద్యార్థిని కొట్టినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు నిరసన తెలియచేయడంతో యీ సంఘర్షణ ప్రారంభం అయింది.

తరువాత పోలీసులను పిలిపించారు.

పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ తరువాత ఒక ప్రకటనయిస్తూ పరిస్థితి ప్రశాంతంగా వుందని అన్నారు.

రాజీనామా

ప్రజాకోర్కెల తిరస్కారానికి, ప్రభుత్వ దమనకాండకు నిరసనగా ఢాకాలో అవామీలీగ్‌కు చెందిన నల్గురు సభ్యులు, జాతీయ అవామీపార్టీకి చెందిన ముగ్గురు సభ్యులు పార్లమెంటుకు రాజీనామా యిచ్చారు.

తమ పార్టీ నాయకుడుఖాన్ అబ్దుల్ వాలీ ఖాన్ నిర్బంధంలో వున్నంతవరకూ ఎలాంటి రాజీ సమస్యా లేదని జాతీయ అవామీపార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రజాతంత్ర కార్యాచరణ సంఘం ఫిబ్రవరి 15న లాహోర్‌లో సమావేశమైనారో 10మంది పార్లమెంటు సభ్యులు రాజీనామా యిచ్చే సమస్యపై చర్చించగలరని పై సమితి ప్రధాన కార్యవర్గం నేడు ప్రకటించింది.

రైతు ఉద్యమం

జాతీయ అవామీపార్టీ "రైతుఉద్యమం" తూర్పు పాకిస్తాన్ గ్రామీణ ప్రాంతంలో అవిర్భావం చెందుతున్నదని ఢాకాకు చేరుతున్న వార్తలద్వారా తెలుస్తున్నది.

కొన్ని ప్రాంతాలలో రైతులు పోలీసు స్టేషన్‌లను, ప్రభుత్వ భవనాలను చుట్టుముడుతున్నారనీ, పన్నులు తిరస్కరిస్తున్నారనీ వార్తలు అందుతున్నాయి.

బ్రిటన్‌లోని పాక్ విద్యార్థుల విజ్ఞప్తి

పాకిస్తాన్‌కు తిరిగివెళ్ళి అయూబ్ ఖాన్ వ్యతిరేక పోరాటంలో పాల్గొన వలసిందిగా బ్రిటన్‌లో పాక్ విద్యార్థులకు బ్రిటన్‌లోని పాక్ విద్యార్థుల సమాఖ్య నిన్న ఒక ప్రకటనయిస్తూండటంతో తెలిపింది.

రావల్పిండి విద్యార్థుల విజ్ఞప్తి

బ్రిటన్ వామపక్ష విద్యార్థి ఉద్యమ నాయకుడు పాకిస్తాన్ జాతీయాయుధీభవను ఆహ్వానించడానికి ఆహ్వానసంఘం ఏర్పాటు చేయబడినట్లు రావల్పిండివిద్యార్థులు నిన్నప్రకటించారు.

అలీ నాయకత్వం క్రింద విద్యార్థి లోకాన్ని సమీకరించడానికి వీలుగా దేశవ్యాపిత పర్యటన చేయాలని భావిస్తున్నానని స్థానిక విద్యార్థి నాయకుడు రాజా అన్వార్ నేడిక్కడ ప్రకటించాడు.

అయూబ్ వైఖరి

ఫిబ్రవరి 17నజరిగే సమాలోచనలకు ప్రజాతంత్ర కార్యాచరణసంఘ నాయకులమినహాయితర నాయకులను అయూబ్‌ఖాన్ పిలిచినట్లు కనపడటంలేదని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

చర్చలకు ప్రజాతంత్ర కార్యాచరణసంఘ నాయకులుకాని వారిని ఆహ్వానిస్తారా అన్న ప్రశ్నకు నిన్న రావల్పిండిలో అయూబ్‌ఖాన్ సమాధానం చెబుతూ యెవరు చర్చలకు వస్తారో చూడవలసి వుందని అన్నారు.

పెషావర్ యూనివర్సిటీ విద్యాసంస్థల మూత

మార్చి 3 వరకు పెషావర్ యూనివర్సిటీకి చెందిన అన్ని విద్యాసంస్థలు మూసివేశారు.

న్యాయవిచారణ

శాంతి పద్ధతులు నెలకొల్పడానికి బాధ్యులైన అధికారులు ఘటనల కాలంలో జరిగిన సంఘర్షణలలో యెక్కడెక్కడ మితిమీరి ప్రవర్తించారో అక్కడ న్యాయ విచారణ జరిపించడానికి ట్రిబ్యునల్‌కు నాయకత్వం వహించడానికి పదవీ విరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తిని నియమించడానికి పశ్చిమ పాకిస్తాన్ నిర్ణయించింది.

ప్రపంచంలోకెల్లా పెద్ద ఉక్కు మిల్లు

జపాన్‌లో ఉత్పత్తిప్రారంభం

టోక్యో, ఫిబ్రవరి 12

ప్రపంచంలో కెల్లా పెద్దదయిన ఉక్కు మిల్లు నేడు ఉత్పత్తిని ప్రారంభించింది.

మధ్య జపాన్‌లోని ఓకయామాలోని ప్రూవ్ ఉక్కు కర్మాగారం సాలీనా 85 లక్షల టన్నులను ఉత్పత్తిచేస్తున్నది. సాలీనా 213 లక్షల ఉత్పత్తికి కిగల బదవ బ్లాస్ట్ ఫర్నేస్ నేడు ఉత్పత్తిని ప్రారంభించింది.

గతంలో అమెరికాకు చెందిన గైర్ మిల్లు ప్రపంచంలో కెల్లా పెద్దదిగా వుండేది దాని సాలుసరి ఉత్పత్తి 83 లక్షల టన్నులు.

10 బ్లాస్ట ఫర్నేసులను ఉపయోగిస్తూసాలీనా ఒక కోటి టన్నుల ఉక్కును ఉత్పత్తిచేసే మిల్లు సోవియట్ యూనియన్‌కు వుంది.

'ప్రత్యేక తెలంగాణా సమస్యలను పరిష్కరించదు'

మంత్రి వి. బి. రాజు ప్రకటన

గజ్వేల్, ఫిబ్రవరి 12

ప్రస్తుత తెలంగాణా ఆందోళనకు మూల కారణం సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడమేనని, ప్రత్యేక తెలంగాణా వినాదంద్వారా ఈ సమస్య పరిష్కరించబడదని, రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ జరిగిన స్థానిక నాయకుల సమావేశంలో పేర్కొన్నారు.

ఆయన తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ భారీఎత్తున పెట్టుబడులను ఆకర్షించుకోవడం, ఆర్థిక కార్యక్రమాలను అభివృద్ధి చేయడం ద్వారానే తప్ప, ప్రత్యేక తెలంగాణా వినాదం వల్ల సమస్యలు పరిష్కరించబడవని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణా ఆందోళన సందర్భంగా ఇటీవల జరిగిన సంఘటనలను పరిశీలించే నిమిత్తం మెదక్ జిల్లాలో రెండు రోజుల పర్యటనకు శ్రీ వి. బి. రాజు నేడిక్కడకు వచ్చారు.

యువకులు పంథ విద్రోహులుదారి పడకుండా వుండాలని విజ్ఞప్తిచేశారు.

తొలుత శ్రీ వి. బి. రాజు అన్ని విద్యా సంస్థలకుచెందిన విద్యార్థి నాయకులను వివిధ రాజకీయ నాయకులను విడివిడిగా సిద్దిపేటలో కలుసుకున్నారు.

నిక్సన్ మంత్రివర్గంలో నీగ్రోల నాయకుడు

వాషింగ్టన్, ఫిబ్రవరి 12

నీగ్రో పౌరహక్కుల నాయకుడు రోక్స్ పార్కర్‌ను (49 సంవత్సరాలు) అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఆరోగ్య, విద్య, సంక్షేమశాఖ సహాయమంత్రిగా నియమించారు.

ప్రభుత్వంలో చేరాలనే తన నిర్ణయాన్ని నీగ్రోలు విమర్శించవచ్చునని పార్కర్ తెలియచేశారు. నీగ్రోల నిరసనను తాను అంగీకరిస్తానని, అయితే కొంతమంది నీగ్రోలు పరిపాలనాశాఖలో చేరవలసిన అవసరం వున్నదని పార్కర్ అన్నారు.

బయటవుండి నిక్సన్‌ను విమర్శించే బదులు మంత్రివర్గంలో వున్నట్లయితే మరి కొంత మేలు చేయగలనని అన్నారు.

నీగ్రోల సంఘం మాజీ అధ్యక్షుడు పార్కర్, సంక్షేమశాఖలో కీలకమైన స్థానంలో వుంటారు. పాఠశాలల సమైక్యత, నీగ్రోల సంక్షేమం మొదలయిన శాఖలను పార్కర్ నిర్వహించవలసి వుంటుంది.

యీ సమాచారం ప్రచురిస్తుందనీ, అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో గాలిబ్ కవితా పఠనానికి ఏర్పాట్లు చేస్తుందనికూడా ప్రకటింపబడింది.

'హడ్సన్ రివ్యూ' అనే పత్రిక గాలిబ్ గీతానువాదాల ప్రత్యేకానుబంధాన్ని ప్రకటిస్తుంది.

గాలిబ్ కవిత్వంపై ముషైరా

గాలిబ్ శతవర్షంతి సందర్భంగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

గాలిబ్ శతవర్షంతి సందర్భంగా ఈ నెల 22 వ తేదీ రాత్రి ఎర్రకోటలోని దివానీ ఆమ్ హాలులో ప్రఖ్యాత ఉర్దూ కవుల ముషాయిరా (కవితాగోష్ఠి) జరుగుతుంది.

ఈ ముషాయిరాలో ముప్పది మందికిపైగా ఉర్దూకవులు పాల్గొని, మహాకవి గాలిబ్‌కు కవితా నీరాజనాలర్పిస్తారు.

కేంద్ర న్యాయశాఖవనంత్రి శ్రీయూనస్ సలీమ్ అధ్యక్షతన జరిగే యీ ముషాయిరాకు, అలిఘర్ ముస్లిం విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ శ్రీ రషీద్‌అహ్మద్‌సిద్దికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సదస్సును అఖిలభారత గాలిబ్ శతవర్షంతి కమిటీవారు ఏర్పాటు చేస్తున్నారు.

భారతభాషలకు చెందిన ఫిరాక్ గోరఖ్‌పురీ, జోష్ మల్సియానీ, నారాయణ్ ముల్లా, నర్దార్‌జాఫ్రీ, మఖ్దూంమొహియుద్దీన్, రవీంద్ర సిద్దికి, సామీర్ నిజామీ, కైఫీ అజ్మీ, మజ్రూ సుల్తాన్‌పురీ, సాహిర్ లుధియాన్వీ, వికిందర్ అలీవజ్ద్, మొయిన్ అహసన్ జాజీ, జగన్నాథ్ ఆజాద్, ఆజాద్, అలీ జావేద్, కైఫీ, సలామ్ మచిల్షహ్రీ, మహూర్ వహీద్, షాన్ తమక్ నాన్, అఖ్తర్ ఇమాన్, కరీమ్ అజీజ్, నజీమ్ ప్రతబఖీ, మన్జర్ సరీమ్ గులో రంపీ తంపీ, వకీల్ మేరాదా దాదీ, జావర్ హమీద్‌లు ఈముషాయిరాలో పాల్గొంటున్నారు.

పాకిస్తాన్ నుండి ఫెయిజ్ అహ్మద్ ఫెయిజ్, సయ్యద్ మహమ్మద్ జాఫ్రీ, కౌతర్ నఖాయ్, హిమయాన్ లీఫాయిర్ జమాల్ ఉల్ దీన్‌లను యీ ముషైరాకు ఆహ్వానించారు.

అమెరికాలో గాలిబ్ శతవర్షంతి

న్యూయార్క్‌లోని ఆసియా సమాజం గాలిబ్ గీతాల ఆంగ్లానువాదాన్ని ప్రచురించబోతోంది.

గాలిబ్ లేఖల ఆంగ్లానువాదాన్ని కూడా ప్రచురిస్తుంది.

తమిళనాడు మంత్రివర్గ విస్తరణ

11 మంది సభ్యులమధ్య శాఖల విభజన

మద్రాసు, ఫిబ్రవరి 13

తమిళనాడు మంత్రివర్గంలోకి మరి నలుగురిని తీసుకోవడంతో మంత్రివర్గసభ్యుల సంఖ్య 11 కు పెరిగింది.

కొత్తగా శ్రీయుతులు పి. యు. షణ్ముగం, (ఎం. ఎల్. సి.), ఎస్ పి. ఎ. ఆదితనార్ (ఎం. ఎల్. ఎ.), కె. వి. సుబ్బయ్య (ఎం. ఎల్. ఎ.), బి. వి. రామన్ (ఎం. ఎల్.ఎ.) లను ముఖ్యమంత్రి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఈ క్రొత్త మంత్రులు ఫిబ్రవరి 15 న ఉదయం 11.30 కు రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం జరుపుతారని అధికారయతరంగా నేడు ప్రకటించారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కొత్త మంత్రుల పేర్లను గవర్నర్ శ్రీ ఉజ్జల్ సింగ్‌కు సమర్పించగా గవర్నర్ మంత్రివర్గ విస్తరణకు ఆమోదాన్ని ప్రకటించారు.

నిన్న అర్ధరాత్రి హఠాత్తుగా ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో 11 మంది మంత్రుల శాఖలను ప్రకటించారు.

ఆయా మంత్రులు నిర్వర్తించే శాఖల బాధ్యతలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

ముఖ్యమంత్రి శ్రీకరుణానిధి పబ్లిక్, సాధారణపరిపాలన వివరాలు, ఐ సి ఎస్. ఐ.ఎ.ఎస్, అధికారులు, రెవెన్యూ అధికారులు, డిప్యూటీ కలెక్టర్లు, పోలీసు అధికారుల వివరాలు, ఎన్నికలు, మద్యనిషేధపట్టం,సమాచార, ప్రచార, సినిమాటోగ్రఫీ చట్టాలు.

కె.ఎ. మదియళగన్: ఆర్థిక వివరాలు ప్రణాళిక, రెవెన్యూ, వాణిజ్య పన్నులు, విదేశాలలో భారతీయులు, కాందిశీకులు.

ఎ. గోవిందస్వామి: ఆహార వ్యవసాయ వివరాలు పశుగణాభివృద్ధి, మత్స్యశాఖ, అటవీ, సింకోనాలు.

శ్రీమతి సత్యవాణిముత్తు: ఆరోగ్యం వైద్యం హరిజన సంక్షేమం, మహిళల శిశు సంక్షేమం, స్టేషనరీ ప్రభుత్వ ప్రెస్, టూరిజం తదితరాలు.

ఎస్. మాధవన్: పరిశ్రమలు, ఎత్తైనా, ఇనుము, ఉక్కు, ఉద్యోగాలు, కంపెనీలు, విద్య, న్యాయశాఖ, కోర్టులు, అధికారదాన.

సాదికీపాషా: పబ్లిక్‌వర్క్స్, మైనర్ ఇరిగేషన్‌లు రోడ్‌లు వాక్స్ బోర్డ్‌లు.

ఎం. ముత్తుస్వామి: స్థానిక పరిపాలన మున్సిపల్ పరిపాలన, ఖాది, గ్రామీణ పరిశ్రమలు తదితరాలు.

పి.ఎన్. షణ్ముగం: కార్మికశాఖ పోర్టులు, రైళ్ళు, తూకాలు, కొలమానాలు చట్టం తదితరాలు.

ఎస్, ఐ. పి. ఎ.: ఆదితనార్: సహకారం రవాణా, జాతీయ రవాణా, మోటారు వాహనాల చట్టం.

కె. వి. సుబ్బయ్య: మత సంబంధ వ్యవహారాలు, హౌసింగ్‌బోర్డ్.

బి. వి. రామన్: విద్యుత్ కుటీరాలపై చట్టం.

నిన్న ప్రకటించిన ఈ జాబితాయే అంతిమ నిర్ణయం అని ముఖ్యమంత్రి తెలిపారు.

మాజీ పరిశ్రమల మంత్రి శ్రీ నెడుంచెజియన్ ఎన్నడు మంత్రివర్గంలో చేరాలనుకున్నా ఆయన కోరకు తలుపులు తెరచుకునే ఉంటాయని శ్రీ కరుణానిధి అన్నారు.

ఎ. బి. పి. ఎ. ఆదితనార్ వయస్సు 64 సంవత్సరములు. ఇతను 'దినతంతి', 'మురసొలి' అనే రెండు తమిళ దినపత్రికలను స్థాపించారు. ఆయన మద్రాసు స్పీకర్‌గా 1967 మార్చిలో ఎన్నికై ఆగస్టులో రాజీనామా చేశారు.

శ్రీ కె. వి. సుబ్బయ్య తిరువిజిల్లా డి. ఎం. కె. కు కోశాధికారిగా పనిచేశారు. ఆయన వయస్సు 49 సంవత్సరాలు. పార్టీ జనరల్ కౌన్సిల్ సభ్యులు.

శ్రీరామన్: షెడ్యూల్డు కులానికి చెందిన సభ్యుడు. మదురై జిల్లాకు చెందిన అడ్వొకేటు. 38 ఏళ్ళవాడు. బ్రహ్మచారి. పాఠశాలలో చదువుకున్నప్పటి నుండి కజగం కార్యకలాపాలలో పాల్గొన్నవాడు.

శ్రీ షణ్ముగం ఉత్తర దక్షిణ అర్కాట్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎన్నికైన జనసమంతరి సభ్యుడు. తిరువణ్ణామలై మున్సిపల్ అధ్యక్షుడుగా ఎన్నికైన డి. ఎం. కె కు చెందిన వ్యక్తిగత అతిపిన్న వయస్కుడుకూడా.

బొంబాయిలో ప్రశాంతత

బొంబాయి, ఫిబ్రవరి 13

బొంబాయి నగరంలోను దాని పరిసర ప్రాంతాలలోను ఈ రోజు పరిస్థితి ప్రశాంతంగా వున్నది

మధ్యాహ్నం వరకు యెలాంటి సంఘటనలు జరుగలేదు. కర్ఫ్యూ ఎత్తి వేశారు.

రైళ్ళు, బస్సులు మామూలుగా నడుస్తున్నాయి ప్యాక్టరీలు, విద్యాసంస్థలు ప్రారంభం అయినాయి.

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం

కలకత్తా, ఫిబ్రవరి 13

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం నేడిక్కడ ప్రారంభం అయింది. తన నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఒకప్రక్క జరుగుతుండగా శ్రీ జ్యోతిబాసు ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

ఫరక్కా సమస్యపై మంత్రులస్థాయీ చర్చలు

పాకిస్తాన్ ప్రతిపాదన

రావల్పిండి ఫిబ్రవరి 13

ఫరక్కా వ్యవహారం విషయమై భారత దేశంలో గల వివాదానికి సామరస్య పూర్వక పరిష్కారాన్ని కనుగొనేందుకు మంత్రుల స్థాయి సమావేశం జరగాలని వచ్చే నెలలో ఇస్లామాబాద్‌లో జరుగనున్న చర్చలలో పాకిస్తాన్ పట్టుబడుతుందని పాక్ విదేశాంగ మంత్రి అర్జాద్ హుస్సేన్ చెప్పారు.

ఆ సమావేశం విఫలమైతే పాకిస్తాన్ ఫరక్కా సమస్యను అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళుతుందన్నారు.

ఆయన నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అంతర్జాతీయ న్యాయసూత్రాలకు సంబంధించినంతవరకు పాకిస్తాన్ కేసు పటిష్టంగా వుందని చెప్పారు.

ఇస్లామాబాద్ ప్రభుత్వ కార్యదర్శుల స్థాయిలో జరుగనున్నవి.

హర్యానా శాసనసభ బడ్జెట్ ఆమోదం

చండీఘర్, ఫిబ్రవరి 12

1969-70 సంవత్సరానికి బడ్జెట్ డిమాండ్ల నన్నింటిని హర్యానా శాసనసభ నేడు ఒక మూజువాణి ఓటుతో ఆమోదించింది.

రు. 142 కోట్ల పద్దులకు సంబంధించిన అన్ని డిమాండ్లనుకూడా ఒక్క మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది.

సభలో ప్రతిపక్ష సభ్యులెవ్వరూ హాజరు కాలేదు.

నలుగురు ప్రతిపక్ష సభ్యుల్ని సస్పెండు చేయడంవల్ల మిగతా ప్రతిపక్ష సభ్యులందరూ సభ కార్యక్రమాలను బహిష్కరిస్తున్నారు.

నల్గొండలో రాష్ట్ర సమాచార మంత్రి పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 12

నల్గొండలో ప్రశాంతి నెలకొన్నదని, సాధారణ పరిస్థితులు ఏర్పడినవని రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజి నేడిక్కడ పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

తాను రెండురోజులపాటు నల్గొండజిల్లాలో జరిపిన పర్యటనలో, అనేక వదంతులు, కొన్ని పత్రికా ప్రకటనలు ఎక్కువ హానికలుగ జేశాయని ప్రజలు తనతో పేర్కొన్నారని ఆయన పత్రికలవారికి తెలియజేశారు.

కొన్ని ప్రాంతాలలో అవాంఛనీయమైన ఘటనలు జరిగాయని మంత్రి అంగీకరించారు. నల్గొండలో సర్వేయర్ శ్రీ రంగాచార్యుల సజీవ దహనం ఉదహరిస్తూ, అది ప్రస్తుత తెలంగాణా ఆందోళనకు సంబంధించినది కాదన్నారు.

ఆంధ్రప్రాంతంలో తెలంగాణా ప్రజలపై జరిగిన అత్యాచారాలుకూడా తన దృష్టికి వచ్చాయని మంత్రి పేర్కొన్నారు.

బీహార్ ఎన్నికల ఫలితాలు

మొత్తంనియోజకవర్గాలు 318
ఇంతవరకు ప్రకటించినవి 302

పార్టీలు	గెలిచిన స్థానాలు	పోటీ చేసిన స్థానాలు
కాంగ్రెస్	116	318
జనసంఘం	32	301
కమ్యూనిస్టుపార్టీ	23	162
మార్క్సిస్టుపార్టీ	3	29
లోక్‌తాంత్రిక్‌దళ్	8	105
ఎస్. ఎస్. పి.	48	188
పి. ఎస్. పి.	17	95
భారతీయ క్రాంతిదళ్	5	112
జనతాపార్టీ (రాంధన్‌రాజ్)	11	139
శోషిత్‌దళ్ (మండల్)	6	120
ప్రాటిస్టాక్		63
స్వతంత్రపార్టీ	3	49
ఇండిపెండెంట్‌లు	16	20
కార్నాండ్	10	
ఫార్వర్డ్ బ్లాక్	1	

అమర వీరుల స్మారక సభ

హైదరాబాద్, ఫిబ్రవరి 13

నల్లగొండ జిల్లా తుపనగిరి తాలూకాలోని పెణుకుంట్ల గ్రామంలో 1948 ఫిబ్రవరి 10వ తేదీన "అమరవీరులగు రెనకొండి రామిరెడ్డి నాయకత్వాన నిజాం వైదిక మూకలకు ఎదురుగానిల్చి వీరోచితంగా పోరాడి 26 మంది వీరులు తమ ప్రాణాలను అర్పించారు.

1969 ఫిబ్రవరి 1 వ తేదీన రేణిమంద గ్రామంలో శ్రీ బి. సిద్దారెడ్డి అధ్యక్షతన స్మారకసభ జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీఆముక్త రామచంద్రారెడ్డి, నల్లగొండ జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చెన్నారెడ్డి మొదలగువారు సభలో ప్రసంగించారు.

అమరవీరులు ఏ ఆశయసాధనకై పోరాడి తమ ప్రాణాలను అర్పించారో, ఆ ఆశయం సిద్ధించలేదని, ఆ ఆశయం నెరవేరేవరకు అమరవీరుల అడుగు జాడల్లో నడవాలనీ, వారు తలపెట్టిన కార్యాన్ని సాధించాలనీ, బహిరంగసభల ద్వారా ప్రజలకు వారిఆశయాలను చాటి చెప్పాలనీ అన్నారు. దేగుంపేట వైద్యాలయదళంవారు వైద్యానికి ప్రదర్శనలు ఇచ్చారు.

సిద్దిపేటలో మంచినీటి సరఫరా పథకం

తెలంగాణా ప్రాంతీయకమిటీ సహకారానికై అభ్యర్థన

సిద్దిపేట, ఫిబ్రవరి 13

సిద్దిపేట పట్టణానికి సంబంధించిన 21.80 లక్షల రూపాయల అర్బన్యే మంచినీటి సరఫరా పథకానికి ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు సాంకేతిక అనుమతి యిచ్చారు. జీవితభీమా సంస్థనుండిపొందవలసిన రుణాల దాఖలాలో సిద్దిపేట మున్సిపాలిటీని కూడా జేర్చారు.

ఆమేరకు సిద్దిపేట మునిసిపాలిటీ జీవిత భీమాసంస్థ రుణానికి పెట్టుకున్న దరఖాస్తు ఆరీతి ఏమైనదో యీ నాటివరకు తేలలేదు.

సిద్దిపేట మునిసిపాలిటీ యీ పథకం అమలుకోసం 1968 జూలై 26వ తేదీ 102 వ తీర్మానం మేరకు తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షులకి పెట్టుకున్న దరఖాస్తుకు కూడ ఆదేగతిపట్టింది.

తెలంగాణా ప్రాంతీయకమిటీవిధులనుండి సిద్దిపేట మంచి నీటిసరఫరాపథకం అమలుకుగాను రు. 21,30 లక్షల మొత్తాన్ని మంజూరు చేయించవలసిందిగా సిద్దిపేట నియోజకవర్గ ప్రతినిధియైన రిసెన్యూమంత్రి శ్రద్ధవహించాలని స్థానికప్రజలు కోరుతున్నారు. (వి. వి.)

రాత్రి కళాశాల

సిద్దిపేట ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో రద్దీ ఎక్కువగా ఉన్నందున, సిద్దిపేటలో రాత్రి కళాశాలను ఏర్పాటు చెయ్యవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సిద్దిపేట-సిరిసిల్ల మార్గంలో ఆర్.టి.సి. బస్సుల ఏర్పాటు

సిద్దిపేటనుండి సిరిసిల్లకు 24 మైళ్ళ దూరముంది. ఈ రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా వుంది. ఇంతవరకు యీ మార్గంలో ప్రైవేటు బస్సులు తిరుగుతున్నందున ప్రజలు యిబ్బందులకు గురవుతున్నారు.

ఈ రోడ్డుపై మెదలువరచి, యీరూటులో ఆర్. టి. సి. బస్సులను నడపాలనికూడ ప్రజలు కోరుతున్నారు.

రిగ్గుల సప్లయ్

ప్రస్తుతం సిద్దిపేటలో పనిచేస్తున్న చిన్న రిగ్గు ప్రజలకు అంత ఉపయోగకరంగా ఉండటంలేదనీ. అందుచేత 8 అంగుళాల వ్యాసంగల పెద్ద రిగ్గును సంపే ఏర్పాట్లను రిసెన్యూమంత్రి చెయ్యాలని సిద్దిపేట పౌరులు కోరుతున్నారు. మైనర్ రిగ్గు యింతవరకు త్రవ్విన బావులకు చేతిసంపులను ఏర్పాటు చెయ్యాలని కూడ సిద్దిపేట ప్రజలు కోరుతున్నారు.

ప్రధానితో స్పిరిడినోవ్ భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

నిన్న ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీ చేరుకున్న సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ స్పీకరు స్పిరిడోవ్ నిన్న మధ్యాహ్నం ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకున్నారు.

చతుర్థ ప్రణాళికలో

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో ఇదివరకు అనుకున్నట్టే వ్యవసాయం, పరిశ్రమలకు హెచ్చుభాగం కేటాయింపు జరుగుతుందని అనుమానంగా వున్నది.

ఈ విషయమై మొత్తం అంశం పాలావు అంతిమ నిర్ణయం జరిగిపోయినది. అక్కడక్కడ పథకాలమార్పులు మాత్రం యింకా కొంచెం మెరుగులు దిద్దుతున్నారు.

స్థిరమైన ప్రాతిపదికగల పరిశ్రమలకు మూడువేలకోట్లరూపాయలు కేటాయించారనీ, అందులో 300 కోట్లు గ్రామీణ పరిశ్రమలకు అదనంగా కేటాయించారనీ తెలియవచ్చింది.

వ్యవసాయం, స్థిమ్యునిటీ పథకాలకు మొత్తంపై 3,100 కోట్ల రూపాయలు కేటాయించారని కూడా తెలుస్తున్నది.

రవాణా కమ్యూనికేషన్‌లకు 2800 కోట్ల రూపాయలు విద్యుత్‌కు 1000 కోట్ల రూపాయలు కేటాయించారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రణాళికలో ప్రభుత్వరంగానికి కేటాయించిన 14,800 కోట్ల రూపాయలలోను ఆ మిగిలినది ఆరోగ్యం, విద్య, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ఇతర రంగాలకు వెచ్చిస్తారు.

ప్రభుత్వ రంగంలో మొత్తం 14 840 కోట్లను పూర్తిగా కేటాయించాల్సిందిగా ప్రణాళికా సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రాలకు 1500 కోట్ల రూపాయలను సమకూర్చవలసిందిగా ప్రణాళికా సంఘం కోరగా అందులో రాష్ట్రాలు 1,100 కోట్లు మాత్రమే సేకరించగలమని అన్నారనే విషయం పాఠకులకు లోగడ తెలిసిందే. ఆ పరిస్థితిలో మార్పేంలేదు. పైగా ఫైనాన్స్‌కమిషన్ అంతిమ రిపోర్టు ప్రకటితమైన తరువాత రాష్ట్రాలకు మరికొన్ని వనరులు ఇవ్వటం ద్వారా ఆ లోటుపడిన 400 కోట్లరూపాయలు కూడా రాష్ట్రాల ద్వారా సేకరింపజేయవచ్చని ప్రణాళికాసంఘం ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ ప్రణాళికా కాలంలో పారిశ్రామిక రంగంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పథకాలన్నిటినీ పూర్తిచేయాలని సంకల్పించుకున్నారు.

ఎరువులు, క్రిమిసంహారక మందులు, నాఫ్తెరిఫ్ లోహాలు, పెట్రో రసాయనాలు యితర నూనె త్రవ్వకాల పథకాలను కొత్తవి చేపట్టబడ్డాయి.

ఉక్కు అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమంలో బొకారో ఉత్పత్తిని 17 లక్షల టన్నులనుండి 26 లక్షల టన్నులకి పెంచడమైనది

తరువాత 40 లక్షల టన్నులకు ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలను యీ ప్రణాళికా కాలంలోనే ప్రారంభిస్తాయి

దుర్గాపూర్‌లో అల్లాయ్ ఉక్కు ప్రాజెక్టును పూర్తిచేయాలని, పెట్రో రసాయనిక రంగంలో గుజరాత్‌లోని కోయాలీప్రాజెక్టును పూర్తిచేయాలనికూడా ప్రతిపాదిస్తున్నారు.

కరీంనగర్ సమీపంలో ఇటీవల దుండగులు రెండు సైకిళ్ళు విరుగగొట్టి పైర్లను తగులబెట్టారు.

వేలం మరియు టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా, చింతలపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో యీ దిగువ సూచించిన పనులు చేయబడుగాను గ్రామపంచాయితీ కార్యనిర్వహణాధికారిగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేసిన టెండర్లు ది 21—2—1969 తేదీ సాయంత్రం 4 గంటలకు తీసుకొనబడును; మరి అదేరోజు ఉదయం 10 గంటలనుండి పంచాయితీ అధీనములోనున్న 1969-70 సంవత్సరమునకు వారపు, రోజువారి బండ్లస్టాండు మరియు పంచాయితీ ఏరియాలో వేస్ట ప్రోగుచేసుకునే హక్కులను పంచాయితీవారిచే రయాలు చేయబడిన కంపోస్టును బహిరంగముగా పంచాయితీ కార్యాలయమువద్ద వేలం వేయబడును. టెండరు వేలంపాట వరకును, వెల్లడింపవలసిన దరావత్తు వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	దరావత్తు
1.	సమ్మెటవారిగూడెంలో డ్రింకింగ్ వాటర్‌వెల్‌నుండి మెయిన్‌రోడ్డువరకు గ్రావెల్‌రోడ్డు వేయుటనుగురించి	రు

జెక్‌లో వార్సా సైన్యాల జోక్యానికి నిరసన

ఇటలీ పార్టీ మహాసభలో జపాన్, యుగోస్లావియా, రుమేనియా ప్రతినిధుల ప్రసంగాలు

బోలోగ్నా, ఫిబ్రవరి 13 పి టి ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

జెకోస్లొవేకియాలో వార్సాసంధి రాజ్యాల ప్రవేశాన్ని ఇటలీ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో జపాన్, యుగోస్లావియా, రుమేనియా కమ్యూనిస్టుపార్టీ నాయకులు నిన్న విమర్శించారు. రాయిటర్ యింకా యిలా వ్రాస్తున్నారు:

మహాసభలో ఉద్వేగం

దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సంఘటన ప్రతినిధి ప్రసంగించడానికి వేదిక వద్దకు రావడంలో మహాసభలో ఉద్వేగం ఏతాళ స్థాయికి చేరుకొంది.

అమెరికాపై జాతీయ విమోచన సంఘటన సాధించిన సీర విజయాలను వియత్నాంగ్ ప్రతినిధి వెల్లడించినప్పుడల్లా 5000 మంది ప్రతినిధులు ఉద్వేగంతో నిలబడి చప్పట్లు పిక్కటిల్లేటట్లు నినాదాలిచ్చారు.

మహాసభ ముగింపులో అందరూ రెండు నిముషాలపాటు కరతాళ ధ్వనులు చేశారు.

గుజరాత్ శాసనసభలో గందరగోళం

ప్రతిపక్షాలపై మంత్రి దాడి

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 12

ప్రతిపక్షాలు గాంధీ సూక్తులను ప్రస్తావించటం "దెయ్యాలు వేదపఠనం వల్లించటం వంటిదా"ని నేడు గుజరాత్ శాసనసభలో రెవెన్యూమంత్రి శ్రీ ప్రేమ్‌జీభాకర్ అనటంతో ప్రతిపక్షాల తీవ్రఅభ్యంతరాలతో సభ భవనం కంపించిపోయింది. 20 నిమిషాలపైగా అలజడి కొనసాగింది.

పై మాటల్తో మంత్రి తన ప్రసంగం ప్రారంభించగానే ప్రతిపక్షాల సభ్యులు బల్లలు గుద్దుతూ మిన్ను ముట్టేట్లు ఆ మాటలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలిందిగా డిమాండ్ చేశారు.

మంత్రి తన ప్రసంగం ముగించేలోగానే సభ వాయిదా పడింది. వ్యవసాయ భూములపై భూమి పన్ను రద్దు చేయాల్సిందిగా కోరే ఒక ప్రయివేటు బిల్లుపై చర్చలో జోక్యం కల్పించుకుంటూ శ్రీ ఠాకర్ పై ప్రసంగం ప్రారంభించారు.

వరంగల్ ఘటనలపై కమ్యూనిస్టు నాయకుల దర్యాప్తు

ఘటనల వెనుక సంఘ వ్యతిరేకుల హస్తం

వరంగల్, ఫిబ్రవరి 13

వరంగల్ పట్టణంలో జనవరి 28వ తేదీన లూటీలు, దహనకాండ జరిగిన ప్రాంతాలలో శాసనసభ్యులు శ్రీ తీగల సత్యనారాయణ, జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావు, రైతుసంఘ నాయకులు శ్రీ యన్. పి. మోహనరావు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. కాళిదాసులు ఈ నెల. 10వ తేదీన పర్యటించి, నష్టపోయిన వారిని విచారించగా ఈ ఘటనలు పథకం ప్రకారం జరిగినట్లు వెల్లడైంది. వారి దర్యాప్తులో ఈ క్రింది విషయాలు వెల్లడయ్యాయి:

లూటీలు, గృహదహనాలు సంఘ వ్యతిరేక శక్తులవి జరిపినట్లు. సంఘటనలకు ముందుగానే వారు ఆయుధాలు బాలవద్ద నుండి డబ్బు వసూలుచేయటం జరిగింది. లూటీలు దహనకాండ జరుగుతుండగానే కొంతమంది డబ్బు గుంజుకునేందుకుకూడ ప్రయత్నాలు జరిగాయి.

ఇటీవల లూటీచేయబడిన 50 వేల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకోవటం జరిగింది. అయితే స్వాధీనంచేసుకున్న ధనంలో దాదాపు రు 20 వేల రూపాయలను తీసుకొని పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఏరారీ అయినట్లు కూడ వారి దర్యాప్తులో తేలింది. పోలీసు అధికారులు సబ్‌ఇన్‌స్పెక్టర్‌పాడ కనుక్కొని అతనిని డబ్బుతోసహా వరంగల్ తీసుకుని వచ్చినట్లు తెలుస్తోంది.

కొంతమంది దుండగులు సందిగామవద్ద సూసికి చెందిన లారీని అపి 10 వంతు లారీని నష్టపరచినట్లు తెలిసింది. ప్రక్కనున్న వారు దుండగులను తరిమివుంటా అన్నది భద్రపరిచారు.

వరంగల్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ క్షేత్రంవద్ద రు. 30 వేల పొగాకుతో వున్న లారీని దగ్ధంచేసినట్లు, దాదాపు రు 50 వేలవరకు నష్టం జరిగినట్లు వెల్లడయింది.

దాదాపు గత 12 సంవత్సరాలనుండి యిక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకున్నవారిని కూడా మేము కలుసుకోవటం జరిగింది. మెడికల్ కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థులను తరిమివేయటం ఉద్యోగులను కొట్టటం, వారి ఆస్తులను లూటీచేసి కొన్ని వస్తువులను తగులపెట్టి వారిని కూడ తరిమివేయటం జరిగింది.

ఇప్పటికిగూడ కొంతమంది తమ సొంత యిండ్లకు పోయేందుకు భయపడుతున్నారు. పైన జరిగిన ఘటనలు విమర్శిస్తూ తెలంగాణా రక్షణలను వెంటనే అమలు జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రుల రక్షణ ఉద్యమం సందర్భంగా ఆంధ్రలోకూడ తెలంగాణా ప్రజలపై జరిగిన హింసాకాండను విమర్శిస్తూ, తెలుగుజాతి ప్రజల సమైక్యతను కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణా రక్షణలకు మద్దతు యివ్వవల్సిందిగా, తెలుగుజాతి సమైక్యతను భంగం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని విజ్ఞప్తి చేశారు.

పోలీసులు, సైనికులు జరిపిన దౌర్జన్య చర్యలు కూడ దర్యాప్తులో బయటపడినాయి. నిష్పక్షపాతరహితంగా పోలీసులు జరిపిన దౌర్జన్య కాండను విమర్శిస్తూ వరంగల్‌కు తిరిగి రావలసిందిగా ఆంధ్ర ప్రజలను కోరారు. ప్రాంతీయ విభేదాలు మరిచి, అధికార దాహం కల నాయకుల ఉచ్చులో పడరాదని ఆంధ్ర ప్రాంతంవారికి కూడ విజ్ఞప్తి చేశారు.

ఘనాపూర్ వద్ద ధాన్యం లూటీ

మెదక్ తాలూకా ఘనాపూర్ వద్ద జనవరి 30 వ తేదీన 50 పుట్ల ధాన్యాన్ని లూటీ చేయటం జరిగింది. ఆంధ్రలో ఒక తాహసిల్ కుటుంబాన్ని అమర్యాద పరిచినట్లు వచ్చిన వార్తను ఖండించినందుకు తెలంగాణా ప్రాంతీయులైన మెదక్ డి. డి. వోను 29 వ తేదీన దుండగులు కొట్టారు.

వరంగల్ తాలూకాలోని పెద్దపెండియాల్ గ్రామంలో 30 సంవత్సరాల క్రితం వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న ఆంధ్ర ప్రాంత ప్రజలపై దౌర్జన్యం చేయాలని గ్రామ పట్వారీ నిర్ణయించుకున్నాడు. అందుకొరకు ఆయన విద్యార్థులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఆంధ్ర ప్రాంత ప్రజలు వుంటున్న స్థలాల సర్వేనంబర్లను తన పేరు మీద మార్చుకుని వారిని వెళ్ళగొట్టేందుకు ప్రయత్నాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

వారపత్రికల సంపాదకుల అరెస్టుపై ఖండన

ఉర్దూపత్రికల అసోసియేషన్ అధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 12

రాష్ట్రంలో జరిగిన ఆందోళన సందర్భంగా రెచ్చగొట్టే వ్రాతలు వ్రాసటందారనే అభియోగంపై కొన్ని వార పత్రికల సంపాదకులను, ముద్రాపకులను అరెస్టు చేయాటన్ని ఆంధ్రప్రదేశ్ ఉర్దూ పత్రికా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అతీకిద్దీక్ ఒక ప్రకటనలో ఖండించారు.

ప్రజాస్వామ్యంలో పత్రికాస్వాతంత్ర్యానికి భంగం కలిగించే ప్రభుత్వ నిరంకుశ చర్యలను ఖండించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డునుండి వస్తూన్న ఒక లారీ డ్రైవరు మూలంగా నేడుల్లి గ్రామంవద్ద ఒక బండిని తొలే వ్యక్తి మరణించాడు. 3 ఎడ్లు కూడా మరణించాయి.

భావసమైక్యతకు ఏకైక సాధనం తెలంగాణా రక్షణల అమలు

వరంగల్ పౌరసభలో పలువురి ఉద్ఘాటన

వరంగల్, ఫిబ్రవరి 13

నిర్వివాదాంశమైన హామీ యివ్వడంతో పాటు తెలంగాణా రక్షణలను పట్టుదలతో అమలు జరపడం ఒక్కటే రాష్ట్ర ప్రభుత్వం యీ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి మార్గం అని నేడిక్కడ జరిగిన పౌరసభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు.

స్థానిక మునిసిపల్ చైర్మన్ శ్రీ ఉమా రెడ్డి ఏర్పాటు చేసిన యీ సమావేశంలో రాష్ట్ర సర్వోదయ సంఘం ఏర్పాటుచేసిన శాంతి దళం సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణారక్షణలు సరిగా అమలుజరగకపోవడం మూలాన యీ ప్రాంత ప్రజల్లో నిరాశానిస్పృహలు ప్రబలాయనీ, రక్షణల అమలు కార్యక్రమం నిర్దిష్టంగా చెయ్యబడిందనడానికి ఇటీవల ముఖ్యమంత్రి రాజకీయపార్టీల నాయకులతో చేసుకున్న ఒడంబడికయే ప్రత్యక్ష సాక్ష్యమని కూడా వక్తలు పేర్కొన్నారు.

తెలంగాణా రక్షణల అమలు చారిత్రక బాధ్యతఅనీ, అది జరిగినప్పుడే ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలమధ్య భావైక్యత ఏర్పడుతుందన్న విషయాన్ని ఆంధ్ర నాయకులల్లో ఖచ్చితంగా స్పష్టం చెయ్యాలని వారు కోరారు. గత 12 సంవత్సరాల్లో జరిగియుండవలసిన పని జరగలేదనీ, ఆంధ్రలో ఇటీవల జరిగిన ప్రత్యాందోళనోద్యోగం మూలంగా తెలంగాణా ప్రజల్లో మరిన్ని అనుమానాలు తలెత్తాయనీ వారు పేర్కొన్నారు. వరంగల్లులో జరిగిన గృహదహనాలు, దోపిళ్ళు, హింసా చర్యలను వారు ఖండించి, ఆస్తుల్ని, ప్రాణాలను కాపాడుతూ ఉన్న సంఘ విద్రోహులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పోలీసులు అమాయకులను హింసించటం శోచనీయ విషయమని వారు చెప్పారు. జనవరి 28 న వరంగల్లులో విచ్చలవిడిగా జరిగిన గృహదహనాలకు, లూటీలకు మూలకారణా లేమిటో, అసలు వ్యక్తులెవరో తేల్చేందుకుగాను న్యాయ విచారణ జరగాలని వారు డిమాండ్ చేశారు.

తెలంగాణా జిల్లాలో జరిగిన దుర్ఘటనలను గురించి, పాశీకమైన వార్తలను ప్రచురించిన కొన్ని విజయవాడ పత్రికలను వక్తలు దుయ్యబట్టారు. ఆంధ్ర ప్రాంతం వారిపై చెదురుమదురుగా జరిగిన అత్యాచారాలను గురించి వలసపోయిన ఆంధ్రుల సంఖ్యను గురించి ఆ పత్రికలు అతిశయోక్తులు ప్రకటించాయని వారు పేర్కొన్నారు.

నిజానికి, ఆంధ్ర కుటుంబాలకు, తెలంగాణా వాసులు రక్షణకల్పించిన సంఘటనలు అనేకం జరిగాయి తమ భద్రతగురించి చైతన్యం పట్టించుకోకుండా వారు ఆంధ్రప్రాంతీయులకు రక్షణ కల్పించారు. అయితే అటువంటి అపూర్వ సంఘటనలు పై పత్రికలదృష్టికి రాక పోవటం వాటి దృష్టిదోషమే నని వారన్నారు.

సమావేశంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టరు శ్రీ పి. కె. దొరైస్వామి, యథా పరిస్థితులను సాధించటానికి ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తోందనీ, తమ ఈ కృషిలో ప్రజలసహకారాన్ని అర్థిస్తున్నామనీచెప్పారు.

మొత్తం రు. 50 వేల విలువైన ఆహార ధాన్యాలు స్వాధీనం

నల్గొండ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీనుండి

హైదరాబాద్, ఫిబ్రవరి 12

ఈ వారాంతంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు జరిపిన దాడులలో 52 వేల రూపాయల విలువైన 800 క్వింటాళ్ళ ఆహార పదార్థాలు పట్టుకుని 8 మందిని అరెస్టు చేశారు.

ఈ విషయాన్ని సెల్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఉ. గురునాథరావు నేడిక్కడ తెలియచేశారు.

నల్గొండజిల్లా దేవరకొండలో ఒక సహకార మార్కెటింగ్ సొసైటీ వారం రోజులకు పైగా స్టాక్ రిజిస్టర్లను మూసలేదు. అక్కడవున్న 726 క్వింటాళ్ళ ఆహార పదార్థాలను అధికారులు స్వాధీన పర్చుకుని నరసింహులు అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

గుంటూరుజిల్లా, చినగంజాంలో 5 గురు వ్యాపారస్థులను, ఆహార పదార్థాల అమ్మకం దార్ల లైసెన్సింగ్ ఉత్తర్వులను ఉల్లంఘించినందున అరెస్టు చేశారు.

చిలకలూరిపేటలో లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్న ఒక వ్యక్తినుండి 20 బస్తాల వస్త్ర దినుసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తి మాత్రం దొరకలేదు.

లైసెన్సు లేకుండా ధాన్యం, నిత్యావసర వస్తువులు విక్రయం చేస్తున్న గడ్డం సత్యం అనే వ్యక్తిని సాహుర్కోటలో అరెస్టు చేశారు. అతడినుండి 40 క్వింటాళ్ళ ధాన్యం స్వాధీనపర్చుకున్నారు.

రక్షణ చిల్లుకు యుగోస్లావియా పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

యుగోస్లావ్ పార్లమెంటు ఆమోదించిన జాతీయ రక్షణ బిల్లు బాహ్య దాడి ప్రమాదం నుండి యుగోస్లావియాను దుర్భేద్యదుర్గంగా తయారు చేస్తుందని యుగోస్లావ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

స్టెనోగ్రాఫర్ ద్వారా రికార్డు సేకరణ

రాష్ట్ర హైకోర్టులో అడ్వొకేట్ జనరల్ అభ్యర్థన

హైదరాబాదు ఫిబ్రవరి 12

తెలంగాణా రక్షణల కేసుపై నేడు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్‌మోహన్‌రెడ్డి, న్యాయమూర్తి శ్రీ ఎ. నాంబరివావు వాద ప్రతివాదాలు వింటున్న సందర్భంగా ఉద్రిక్తత ఏర్పడింది.

కోర్టులో జరుగుతున్న వాద ప్రతివాదాలను రికార్డు చేసేందుకు పిటిషనర్ న్యాయవాది శ్రీ పి. ఎ. చౌదరి ఒక స్టెనోగ్రాఫర్‌ను తెచ్చుకున్నందుకు అడ్వొకేట్ జనరల్ అభ్యంతరం చెప్పారు.

శ్రీ చౌదరి యింతవరకు సేకరించిన రికార్డును కోర్టుకు సమర్పించాల్సిందిగా ప్రధాన న్యాయమూర్తి ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్లీడరైన తెలంగాణా రక్షణలపై అడ్వొకేట్ జనరల్ శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం వాదిస్తున్న సందర్భంగా తన వాదనల పూర్తి పాఠం తనవద్ద వున్నదని శ్రీ చౌదరి అన్నారు.

వాదనల పూర్తి పాఠం తనవద్ద వున్నదని శ్రీ చౌదరి తెలిపిన అనంతరం, ఇది అభ్యంతరకరమైన విషయమనీ, కోర్టులోని వాద ప్రతివాదనలను స్టెనోగ్రాఫర్ ద్వారా స్వంతంగా ఎవరూ రికార్డు కేయించుకో గూడదని అడ్వొకేట్ జనరల్ అన్నారు.

తన అనుమతి లేనిదే ఎవరూకూడా కోర్టు వాదనలను రికార్డు చేయకూడదని ప్రధాన న్యాయమూర్తి అడ్వొకేట్ జనరల్‌తో ఏకీభవించారు.

వాద ప్రతివాదనలను ఎవరైనా రికార్డు చేసుకోవచ్చునని అభిప్రాయంలో వున్నాననీ, ఇంగ్లాండులో వీనిని టేపురికార్డుకూడా చేసుకుంటారని శ్రీ చౌదరి అన్నారు.

ఇది ఇంగ్లాండు కాదనీ అయినా అక్కడి కోర్టువ్యవహారాలు తనకు తెలుసుననీ అక్కడ కోర్టు అజమాయిషీలోనే టేపురికార్డు చేయటం జరుగుతుందనీ ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

తనపగల తప్పుడు అభిప్రాయానికి శ్రీ చౌదరి విచారాన్ని వ్యక్తం చేశారు. తాను చేకరించిన రికార్డునంతా కోర్టుకు సమర్పించాలని ప్రధాన న్యాయమూర్తి ఆదేశించారు.

శ్రీ చౌదరి చేసిన వాదనకు బదులు వాదనను అడ్వొకేట్ జనరల్ నేటి సాయంత్రం ముగించారు.

తెలంగాణా ఎన్. జి. ఓ. ల పక్షాన శ్రీ సర్దార్ అలీఖాన్ రేపు తమ వాదనను ప్రారంభిస్తారు.

రాజేంద్రనగర్‌వద్ద క్షీణిస్తున్న పరిస్థితి

తక్షణ జోక్యంతై అసిస్టెంటు లేబర్ కమిషనర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 12

రాజేంద్రనగర్ వ్యవసాయక్షేత్ర సూపరింటెండెంట్ క్షేత్ర అభివృద్ధి అధికారి అవలంబిస్తున్న పనిపాటింపు వైఖరివలన పరిస్థితి క్షీణిస్తున్నదని ఆంధ్ర ఎగ్రికల్చరల్ వ్యవసాయ పరిశోధన, వ్యవసాయ క్షేత్రకార్మికుల యూనియన్, హైదరాబాద్‌లో అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కిచ్చిన మెమొరాండంలో పేర్కొన్నారు.

ఆ మెమొరాండంలో ఈ క్రింది అంశాలు వున్నాయి.

వ్యవసాయ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రక్కన నున్న గ్రామాల నుండి సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు 400 మంది కొత్త కార్మికులను చేర్చటం జరిగింది. ప్రస్తుతం దాదాపుగా వున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, కార్మికుల సమ్మె అవాంఛనీయమైన మలుపుకు తిరగకుండ వుండేందుకుగాను యూనియన్ కార్మికులను నిగ్రహంగా వుండవలసిందిగా కోరటం జరిగింది.

యూనియన్ ప్రకర్షించిన వైఖరిని యూనియన్ బలహీనతగా తీసుకుని కార్మికుల న్యాయమైన కోర్కెలపట్ల అలక్ష్యంప్రకటించి అందోళన సంధర్భంగా కొత్తగా చేర్చుకున్న కార్మికులను రెండు సంవత్సరాల సర్వీసువున్న కార్మికులతోపాటే మామూలు పనిలో పెట్టుకోవాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

ఈ విధానం పూర్తిగా అన్యాయం. దీనిని కార్మికులు ఎటువంటి పరిస్థితులలోను అంగీకరించరు.

ఈ అన్యాయంలోపాటే వాతకార్మికులకు ధర్డీ షీటు యిచ్చి, వ్రాత పూర్వకంగా క్షమాపణ చెప్పవలసిందిగా అధికారులు కార్మికులపై వత్తిడి తెస్తున్నారు.

సినియారిటీ గల కార్మికులను ఇతర కార్మికులను 7.2 నిష్పత్తిలో ఉంచటం జరుగుతుందని గతంలో అధికారులు తెలియచేసినట్లు మీరు (అసిస్టెంట్ లేబర్ కమీషనర్) తెలియచేశారు.

ఫిబ్రవరి 1 వ తేదీనుండి కనీస వేతనాలను యిచ్చేందుకు డ్రస్ సప్లయి చేసేందుకు అధికారులు అంగీకరించటం జరిగింది.

అయితే ప్రస్తుతం అధికారులు అవలంబిస్తున్న వైఖరివలన అసంతృప్తీయ పరిస్థితులు ఏర్పడకుండా జోక్యం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అని మెమొరాండంలో పేర్కొనటం జరిగింది.

ఉద్యోగులపై జరిపిన హింసాయుత చర్యలపట్ల ఖండన

హైదరాబాద్, ఫిబ్రవరి 12

తెలంగాణా ఆందోళన సందర్భంగా అనేకచోట్ల ఉద్యోగులపై జరిపిన హింసాయుత చర్యలను హైదరాబాదు యన్.జి.వో అసోసియేషన్ కార్యవర్గం ఖండించింది.

ప్రస్తుతం నగరంలో వున్న ఉద్రిక్త పరిస్థితిపై సమావేశం ఆందోళన వ్యక్తపరచింది. కార్యవర్గ సమావేశం గత మంగళవారం జరిగింది.

ఈ సంఘటనలకు స్వార్థపరశక్తులు తెలుగుజాతి ప్రజలను తోక్కిపెట్టాలనుకునే వారి బాధ్యత వున్నదని కార్యవర్గం అభిప్రాయపడింది. రాష్ట్ర సమైక్యతను దృష్టిలో పెట్టుకొని ఈ శక్తులను అణచివేసేందుకు ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

కార్యవర్గం శ్రీరంగాచార్యుల కుటుంబానికి హైదరాబాద్ ఉద్యోగుల తరపున సానుభూతిని ప్రకటించింది. శ్రీరంగాచార్యుల కుటుంబ సహాయానికి 116 రూపాయలను సంపించాలని నిశ్చయించటం జరిగింది

కటక్ - పరదీప్ రైలుమార్గానికి శ్రీకారంభోత్సవం

కటక్, ఫిబ్రవరి 13

రు. 9.65 కోట్లు వ్యయ మవుతుందని అంచనా వెయ్యబడిన కటక్-పరదీప్ రైలు మార్గం నిర్మాణానికి ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర రైల్వేమంత్రి శ్రీ పూనాచా ఈ రైలు మార్గం పూర్తయినాడు పరదీప్ రేవునుండి ఇనుప ఖనిజపు ఎగుమతి విస్తృతంగా జరుగుతుందని చెప్పారు.

ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తల్చేర్-బిమ్లాపూర్ రైలు మార్గానికి సంబంధించిన సర్వే పని కూడ యీ సంవత్సరం ప్రారంభమవుతుందని శ్రీ పూనాచా చెప్పారు.

ఏ ఆందోళన జరిగినా, రైల్వే ఆస్తిపాస్తులను విశేషంగా నష్టపరుస్తూనారనీ, యిది శోచనీయమైన విషయమనీ శ్రీ పూనాచా అన్నారు. ఇటీవల బొంబాయిలోను, తెలంగాణాలోను రైల్వే ఆస్తికి కలిగిన నష్టాన్ని ఆయన యీ సందర్భంగా ఉదహరించారు.

ఓరిస్సా రాష్ట్రంలోఉన్న అపారమైన ఖనిజసంపదను సక్రమంగా వినియోగించుకోవాలంటే రైల్వేశాఖ రవాణాసౌకర్యాలను మరింత అధికంగా కల్పించాలని శ్రీ సింగ్‌దేవ్ విజ్ఞప్తి చేశారు.

శ్రీశైలానికి విజయవాడనుండి ప్రత్యేక బస్సులు

మహాశివరాత్రి సందర్భంగా

విజయవాడ, ఫిబ్రవరి 12

ఈనెల 15 వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా విజయవాడనుండి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు నడపబడతాయనీ, విజయవాడ బస్సుస్టాండు కౌంటరువద్ద తిరుగు ప్రయాణపు టిక్కెట్లు అమ్మబడతాయనీ, 14 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు మొదటి బస్సు బయలుదేరుతుందనీ ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్, విజయవాడ డివిజనల్ కంట్రోలరు తెలియజేస్తున్నారు.

మహాశివరాత్రి సందర్భంగా విజయవాడ, మచిలిపట్నాల నుండి కళ్ళేపల్లి, బలుగురు, మోపిదేవులకుకూడా ప్రత్యేక బస్సులు నడుపబడతాయని కూడ ఆయన తెలియజేశారు.

సోవియట్ పరిశ్రమల్లో టోకు ధరల మార్పు

మాస్కో, ఫిబ్రవరి 12

ఉత్పత్తి పరిమాణ, నాణ్యత పెంచడానికి వీలుగా సోవియట్ తేలిక రకపు పరిశ్రమలో టోకు ధరలు మారుతాయని అధికార వార్తా సంస్థ 'టాస్' నేడు ప్రకటించింది.

ఉత్పత్తిపెంచవలసిన వస్తువులపై ధరలు హెచ్చింపబడతాయనీ, తగ్గించవలసిన వాటిపై ధరలు తగ్గింపబడతాయని తెలిపింది.

ఆర్థిక సంస్కరణల కారణంగా ఆర్థిక సాధనంగా వున్న ధరల పాత్ర పెరుగుతున్నదని టాస్ తెలిపింది.

సోవియట్ యూనియన్ చరిత్రలో మొదటి సారిగా ధరల చిల్లర కాల ప్రణాళిక తయారు చేయబడుతున్నదని తెలిపింది.

వచ్చే పదవర్ష ప్రణాళికలో యీ టోకు ధరల మార్పు తెలుపబడుతుందని టాస్ తెలిపింది.

ట్రేడ్‌యూనియన్ రాజకీయ పాఠశాల తేదీల వాయిదా

డాక్టర్ గౌడ్ ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 13

బెల్లంపల్లిలో ఫిబ్రవరి 16, 17 తేదీలలో జరగాల్సిన "ట్రేడ్ యూనియన్ రాజకీయ పాఠశాల" తరగతులు రాష్ట్రంలోని పరిస్థితుల దృష్ట్యా వాయిదా వేయబడ్డాయని డాక్టరు రాజబహదూర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలియపరిచారు.

ఫోన్ నెం. 4259

శ్రీ దుర్గా డిస్పెన్సరీ షాప్

గోపాలరెడ్డి రోడ్ :: విజయవాడ - 2

క్లచ్, స్ప్రింగర్లు, క్లచ్ డిస్కులు ఫారిన్‌మిషన్లపై అనుభవముగల పనివారిచే సరాలములో రీ కండిషన్ చేయబడును. చిన్నకార్లవి, ట్రక్కులవి, బ్రేక్‌డ్రమ్ములు టర్నింగ్, బ్రేక్ షు లైనింగ్, గ్రైండింగ్ ఆధునిక యంత్రములపై అనుభవము గల పనివారిచే సరాలములో చేయబడును.

ఆపరేటర్లకు అందుబాటులో నుండునట్లు రేట్లు నిర్ణయించబడినవి.

బ్రేక్ లైనింగ్స్, క్లచ్ ఫేసింగులు, క్లచ్ సామానులు మావద్ద లభించును.

రైతులకు విజ్ఞప్తి

నమ్మకమైన కర్తీలేని

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

ఈ బోర్డు ప్రదర్శించు డిస్ట్రిబ్యూటర్ల వద్ద మాత్రమే ప్యారీ కొనండి

coromandel gromor కోరమాండల్ గ్రోమోర్ ఎరువులు

అన్ని పైరులకు అవసరమైన రసాయనిక ఎరువు

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

గ్రోమోర్ ఎరువుల సరఫరాలో మీకున్న యిబ్బందులు, వ్యవసాయ విషయాలలో మీకవసరమైన ఉచిత సలహాలకు మాకు వ్రాయండి.

coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3, ఆం.ప్ర.

GAP/AA-161 A9

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ప్రింటర్స్. విజయవాడ-4.